

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com


## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

సోమవారం | 29 | డిసెంబర్ | 2025 | పేజీలు : 19


# కసరత్తు...!



సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, డిసెంబర్ 28, మేజర్ న్యూస్: మున్సిపాలిటీ ఎన్నికలకు ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. కేంద్ర ప్రభుత్వ నిధుల కోసం మున్సిపల్ ఎన్నికలపై ప్రభుత్వం దృష్టి సారించినట్లు వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికలు పూర్తి కావడంతో ఎంపిటిసి, జెడ్ పిటిసి ఎన్నికలు నిర్వహిస్తుందని భావించినా వాటిని ప్రస్తుతానికి పక్కన పెట్టింది. కేంద్రం నుంచి మున్సిపాలిటీలకు వివిధ పథకాల కింద గ్రాంట్లు, కేంద్ర ఆర్థిక సంఘం నిధులను రాబట్టుకునేందుకు మున్సిపల్ ఎన్నికలపై దృష్టి సారించినట్లు మిగతా 2లో..

ముందుగా మున్సిపాలిటీ ...
ఆ తరువాతే పరిషత్ ఎన్నికలు !

కేంద్ర ప్రభుత్వ నిధుల కోసం
మున్సిపల్ ఎన్నికల పై దృష్టి
మొదలైన ఆశావహుల ప్రయత్నాలు
బల్దియాలో రాజకీయ వేడి

## అమ్మ తనానికి అడ్డుకట్ట..?




ఓరి దేవుడో ఇదేం వైద్యం?
దంపతుల అనుమతి లేకుండానే
కుటుంబ నియంత్రణ ఆపరేషన్..!
వైద్యుల నిర్లక్ష్యంతో దంపతుల గగ్గోలు?
బాధితులు ఆసుపత్రి సూపరింటెండెంట్ కు ఫిర్యాదు
తప్పిదం తెలుసుకుని బేరసారాలు?

2 లో

## చోరీలకు పాల్పడుతున్న రాజస్థాన్ కు చెందిన అంతర్ రాష్ట్ర ముఠా అరెస్టు

5 లో





2 లో


## మండలంలో పెద్ద పులుల సంచారం

ఆవుపై పులి దాడి మృతి ఆందోళనలో ప్రజలు
పరిశీలించిన ఫారెస్ట్, పోలీస్ అధికారులు
ఘటన స్థలంలో ఆవుకు పోస్టు మార్టం ఖననం
పులుల సంచారంపై అప్రమత్తమైన అధికారులు
ప్రజలు ఒంటరిగా తిరగ వద్దని ప్రచారం

## మేడారానికి పోటెత్తుతున్న భక్తులు

200 మంది పోలీసు సిబ్బందితో బందో బస్త్

జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్



2 లో



ప్రజలు స్వేచ్ఛగా పోలీస్ స్టేషన్ లలో

## ఫిర్యాదు చేస్తున్నారు

జిల్లాలో నేరాల సంఖ్య తగ్గుముఖం పడుతుంది
ఫిర్యాదు దారుల సంఖ్య పెరుగుతుంది
డ్రగ్స్ నిర్మూలనకు ప్రత్యేక కృషి
సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల ఎంతో ప్రయోజనం ఉంది
వార్షిక సమావేశంలో జిల్లా ఎస్పీ సిరి శెట్టి సంకీర్త్

4 లో



## మేడారానికి పోటెత్తుతున్న భక్తులు

### 200 మంది పోలీసు సిబ్బందితో బందో బస్త్

### జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకాన్

తాడ్వాయి డిసెంబర్ 28మేజర్ న్యూస్ సూర్య : మేడారం సమ్మక్క-సారలమ్మ ఆలయానికి జాతరకు నెలరోజుల ముందే ఉన్నప్పటికీ ఆదివారం భారీ సంఖ్యలో వివిధ ప్రాంతాలనుండి భక్తులు తరలివచ్చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకాన్ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. సుమారు 200 మంది పోలీస్ సిబ్బందితో భద్రతా ఏర్పాట్లు చేపట్టగా,అదనపు ఎస్పీ శివమ్ ఉపాధ్యాయ,అదనపు ఎస్ పీ సదానందం ,ఏఎస్పీ మనన్భట్, డీఎస్పీ ములుగు,జిల్లాలోని అన్ని సర్కిల్ ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు బందోబస్తులో పాల్గొన్నారు. ప్రస్తుతం ఆలయ పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నప్పటికీ, ముందస్తు ప్రణాళికతో పోలీసులు సమర్థవంతంగా జనసందోహాన్ని నియంత్రించారు. ప్రత్యేకంగా రూపొందించిన ట్రాఫిక్ నిర్వహణ ప్రణాళిక ద్వారా ఆలయం పరిసర ప్రాంతాల్లో ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ఎస్ పి చర్యలు తీసుకుంటున్నారు. భక్తులు ప్రశాంతంగా, శాంతియుతంగా దర్శనం కల్పించడంలో పోలీసులు పూర్తిస్థాయిలో అప్రమత్తంగా వ్యవహరిస్తు ట్రాఫిక్ వ్యవస్థ క్రమబద్ధీకరించారు.

## కసరత్తు...!

మొదటి పేజీ తరువాయి..

సమాచారం. ఇప్పటికే అధికారులకు సమాచారం ఇవ్వడంతో పాటు మున్సిపల్ కమిషనర్లతో ప్రత్యేకంగా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించినట్లు వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. అంతేకాకుండా ఆయా మున్సిపాలిటీల వారీగా ఇప్పటి వరకు ఉన్న ఓటరు జాబితాలను తీసుకుంది. ఎప్పుడు షెడ్యూలు వచ్చినా ఎన్నికల నిర్వహణ కు సిద్ధంగా ఉండాలని సంకేతాలు ఇచ్చింది. త్వరలోనే పట్టణ ఎన్నికలకు నగార మోగే అవకాశం కనిపిస్తోంది. దీంతో ఆశవహులు తమ ప్రయత్నాలు షురూ చేశారు.

### పదవీ కాలం ముగిసి...

ఉమ్మడి జిల్లాలో మున్సిపాలిటి పాలకవర్గాల పదవీ కాలం ముగిసి సుమారు 11 నెలలు దాటిందని పలువురు పేర్కొంటున్నారు. 2020 జనవరి 7వ తేదిన ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైంది. జనవరి 22 న మున్సిపల్ ఎన్నికలు జరిగాయి. 25వ తేదిన ఫలితాలు వెలువడ్డాయి. అదే నెల 26వ తేదిన పాలక వర్గాలు కొలువుదీరాయి. వాటి పదవీకాలం ఈ ఏడాది జనవరి 25 వ తేదిలో ముగిసింది. అప్పటి నుండి మున్సిపాలిటీలో ప్రత్యేక అధికారులు పాలన కొనసాగుతుంది. పాలకవ ర్గాలు లేకపోవడంతో మున్సిపాలిటిల్లో నిధుల సమస్య తప్పడం లేదనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. సాధారణంగా పాలకవర్గాలు ఉంటే వారు ప్రభుత్వాన్ని సంప్రదించి కావాల్సిన నిధులు తెచ్చుకుంటారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు కూడా వారి నిధులను కేటాయిస్తారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ ఎన్నికల వైపే ప్రభుత్వం మొగ్గు చూపుతోంది. ఆ తరువాతే జెడ్పిటీసీ, ఎంపిటీసీ ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. ప్రభుత్వం 2019 లో మున్సిపాలిటీ ల్లో వార్డుల పునర్విభజన చేసి 2020 జనవరిలో ఎన్నికలు నిర్వహించింది. ప్రస్తుతం వార్డుల పునర్విభజన చేస్తుందా లేదా అన్నది తేలాల్సి ఉంది. ఒక వేళ వార్డుల పునర్విభజన చేయకపోతే జనవరి మూడో వారంలో లేదా ఫిబ్రవరి మొదటి వారంలో జారీ చేసే అవకాశం ఉంది. పునర్విభజన చేస్తే ఫిబ్రవరి చివరి వారంలో షెడ్యూల్ జారీ చేయవచ్చని వివిధ పార్టీ నేతలు పేర్కొంటున్నాయి. ఈ లోగా ఓటర్ల నమోదు , సమరణ ప్రక్రియ ను పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టనుంది.

## నేడు హనుమకొండ కలెక్టరేట్ లో ప్రజావాణి కార్యక్రమం

హనుమకొండ, డిసెంబర్ 28, మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఈ నెల 29వ సోమవారం ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ప్రజలు ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

# అమ్మ తనానికి అడ్డుకట్ట..?




మహబూబాబాద్ డిసెంబర్ 28మేజర్ న్యూస్ (సూర్య): నవమాసాలు మోసిన తల్లి పురిటి నొప్పులతో ప్రభుత్వం జనరల్ ఆసుపత్రికి వస్తే వైద్యులు పరీక్షించి ఆపరేషన్ చేయాలని ఆ దంపతులకు సూచించారు..ఆ దంపతులు ఆపరేషన్ చేసి తల్లి బిడ్డలను బతికించాలని సంతకాలు చేశారు.. కానీ మహబూబాబాద్ జిల్లా ప్రభుత్వం జనరల్ ఆసుపత్రిలో షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. వైద్యుల నిర్లక్ష్యానికి పరాకాష్టంగా నిలిచే అత్యంత దారుణమైన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అత్యంత విశ్వసనీయ సమాచారం మేరకు మహబూబాబాద్ జిల్లాలోని దంతాలపల్లి మండలంలోని ఓ గ్రామానికి చెందిన నిండు గర్భిణికి పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు జిల్లా ఆసుపత్రికి గత ఐదు రోజుల క్రితం తీసుకొని వచ్చారు. వైద్యులు అన్ని పరీక్షలు చేసి నార్మల్ డెలివరీ కాదు అని వెంటనే ఆపరేషన్ చేయాలని కుటుంబ సభ్యులకు వైద్యులు తెలపడంతో కుటుంబ సభ్యులు ఆపరేషన్ చేసేందుకు ఒప్పుకున్నట్లు సమాచారం. కానీ ఆ దంపతులు ఆపరేషన్ చేసేందుకు ఒప్పుకున్నాం. కానీ కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసేందుకు ఒప్పుకోలేదని ఆ దంపతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాము మరో బిడ్డను కనాలనే ఉద్దేశంతో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ వద్దన్నామని, కానీ వైద్యులు నిర్లక్ష్యంతో తమకు పిల్లలు పుట్టకుండా ఆపరేషన్ చేశారని ఆవేదన వ్యక్తంచేశారు.

### ఓరి దేవుడో ఇదేం వైద్యం..

డెలివరీ కోసమని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి వస్తే వైద్యులు డెలివరీ చేయకుండా ఆపరేషన్ పేరుతో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసిన ఘటన కలకలం రేపింది. కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేశారని తెలుసుకున్న బంధువులు కుటుంబ సభ్యులు డాక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆందోళన దిగారు. తమకు న్యాయం చేయాలని ఆసుపత్రి సూపరిండెంట్ కు ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

### తప్పిదం తెలుసుకొని బేర సారాలు..!?

వైద్యుల అత్యుత్సాహం, నిర్లక్ష్యంతోనే డెలివరీ కోసం వచ్చిన మహిళకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసినట్లు తెలుస్తోంది.కానీ వైద్యుల తప్పిదం ఉందని తెలుసుకున్న వైద్యులు బాధిత కుటుంబ సభ్యులతో భేరసారాలు సాగిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

### బాధితులు ఫిర్యాదు చేశారు..న్యాయం జరిగే విధంగా చూస్తాం..

డెలివరీ కోసం వచ్చిన మహిళకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసినట్లు జరుగుతున్న ప్రచారం పై ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరిండెంట్ బి శ్రీనివాస్ రావు సూర్య దినపత్రిక ప్రతినిధి ఫోన్ లో వివరణ కోరగా బాధితులు తనకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అంతేకాకుండా సదరు డాక్టర్ తో ,హెచ్ ఓ డి సభ్యులతో మాట్లాడి, బాధితులకు న్యాయం జరిగేలా చూస్తానని అన్నారు.

# మండలంలో పెద్ద పులుల సంచారం

చిట్యాల, డిసెంబర్ 28 మేజర్ న్యూస్: రైతు తన వ్యవసాయ చేను వద్ద రాత్రి ఉంచిన ఆవు ఎద్దు పై పెద్ద పులి దాడి చేయడంతో ఆవు మృతి చెందిన ఘటన ఆదివారం జయశంకర్ జిల్లా చిట్యాల మండలం జడల్ పేట శివారులో జరిగింది. గ్రామస్తులు అధికారుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి... చిట్యాల మండలం జడల్ పేట గ్రామానికి చెందిన బొట్ల రాజ పోశయ్య నైన్ పాక, జడల్ పేట అడవి బోడు సమీపంలో తనకు ఉన్న ఆవు, ఎద్దును తన వ్యవసాయ భూమి వద్ద శనివారం రాత్రి కట్టి వేసి ఇంటికి వచ్చాడు. ఆదివారం వ్యవసాయ చేను వద్దకు వెళ్లి చూడగా మృతి చెంది ఉండడానికి గమనించాడు. ఆవు మెడపై తీవ్ర గాయాలు ఉండడాన్ని చూసి చుట్టు పక్కల భూమి లలో పులి పాద ముద్రలు గమనించాడు. పులి దాడి చేసిందని గమనించి గ్రామస్తులకు, అటవీశాఖ, పోలీస్ అధికారులకు సమాచారం అందించారు. దీంతో పులి సంచారం వార్తలు వెలుగులోకి రావడంతో మండల ప్రజలు ప్రజలు చుట్టుపక్కల ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. ఆవు పై పులి దాడి చేయడానికి సమాచారం అందుకున్న అటవీశాఖ డీఎఫ్ఓ నవీన్ రెడ్డి, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ చంద్రమౌళి, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ రత్న జ్యోతి, ఎస్సైలు శ్రావణ్ కుమార్, హేమలత, ఈశ్వరయ్య, సిబ్బంది ఘటనా స్థలికి వెళ్లి పులి దాడి చేసిన ప్రాంతాన్ని, పరిశీలించారు. వ్యవసాయ చేను వద్ద పులి పాదముద్రలను సేకరించి నిర్ధారించారు. ఘటన



స్థలి వద్దనే ఆవుకు పశువైద్యాధి కారి అప్పని అజయ్ ఆధ్వర్యంలో పోస్టుమార్టం నిర్వహించి ఖననం చేశారు. పులి సంచారం పై అప్రమత్తమైన పోలీస్, ఫారెస్ట్ అధికారులు చుట్టు పక్కల గ్రామాలైన రామచంద్రా పూర్, బాసింగ్ పల్లి, జడల్ పేట, అందుకుతండ, నైన్ పాక, చైన్ పాక, శాంతినగర్ తదితర గ్రామాలలో ప్రజలను అప్రమత్తం చేస్తూ ఒంటరిగా ప్రజలు తిరగ వద్దని ప్రచారం నిర్వహించారు.





# భాగిర్తిపేట నూతన సర్పంచ్ కు ఘన సన్మానాలు

## అయ్యప్ప స్వాముల మిత్రబృందం, ఎస్ఎస్సి క్లాస్మేట్ మిత్రుల అభినందనలు

రేగొండ, డిసెంబర్ 28, మేజర్ న్యూస్ (సూర్య): రేగొండ మండలంలోని భాగిర్తిపేట గ్రామంలో భారతీయ జనతా పార్టీ నుంచి నూతన సర్పంచ్ గా ఎన్నికైన పెరుమాండ్ల శ్రీలత తిరుపతి గౌడ్ కి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఈ సందర్భంగా రంగశాయిపేట అయ్యప్ప స్వాముల మిత్రబృందం ఆధ్వర్యంలో ఆదివారం వారిని పూలమాలలతో గౌరవించి, శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం అయ్యప్ప నామస్మరణతో వారిని ఆశీర్వదిస్తూ.. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా నడిపించాలని ఆకాంక్షించారు. అదే విధంగా, చిన్ననాటి విద్యాభ్యాస కాలం నుంచి స్నేహబంధం





కొనసాగిస్తున్న ఎస్ఎస్సి క్లాస్మేట్ మిత్రబృందం కూడా నూతన సర్పంచ్ ను ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు. చిన్ననాటి చదువు రోజుల మైత్రి నుంచి ప్రజాప్రతినిధిగా ఎదిగిన ప్రయాణాన్ని తలుచుకుంటూ, మిత్రబృందం సమక్షంలో ఆ క్షణాలు భావోద్వేగంగా మారాయి. ప్రజల మద్దతుతో విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శ్రీలత తిరుపతి గౌడ్ నాయకత్వంలో గ్రామం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కత్తి ఎల్లా గౌడ్, సిద్ధ మధు కుమార్, పరికిపండ్ల రాజేశ్వరరావు, బాల రంజిత్ కుమార్, దామెర కొండ కరుణాకర్, బోయిన ప్రతీబ్, కార్తీక్ రాజు, ఉపేందర్, నిరంజన్, శ్రీనివాస్, అలాగే ఎస్ఎస్సి క్లాస్మేట్స్ మార్క శేఖర్, ముక్కెర శంకర్, ముక్కెర రాజారాం, రమేష్, మధు తదితర మిత్రులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించాలి

## ఎంఎల్సీ శ్రీపాల్ రెడ్డికి వినతిపత్రం అందచేసిన ఎయిడెడ్ కళాశాల పార్ట్‌టైమ్ సిబ్బంది




వరంగల్ డిసెంబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య)తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎయిడెడ్ కళాశాలలో పనిచేస్తున్న పార్ట్‌టైమ్ సిబ్బంది ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా దీర్ఘకాలంగా ఎదురవుతున్న సమస్యలను వారు ఆయన దృష్టికి తీసుకువచ్చారు.ముఖ్యంగా జీతాల పెంపు,ఉద్యోగ భద్రత కల్పించడం,అలాగే ప్రభుత్వ ఖజానా ద్వారా గవర్నమెంట్ కాంట్రాక్టు లెక్చరర్స్కు చెల్లిస్తున్న జీతాలను ఎయిడెడ్ కళాశాలల పార్ట్‌టైమ్ సిబ్బందికీ వర్తింపజేయాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ అంశాలపై ఎంఎల్సీ శ్రీపాల్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ,పార్ట్‌టైమ్ సిబ్బంది సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పార్ట్‌టైమ్ అధ్యాపకులు,బోధనేతర సిబ్బంది సంఘం నాయకులు పాల్గొన్నారు.

# కలుషితం అవుతున్న ముసలమ్మ వాగు నీరు

## వ్యర్థాలను వాగులో వేస్తున్న పలువురు వ్యాపారులు




మంగపేట, డిసెంబర్ 28, సూర్య (మేజర్ న్యూస్): ములుగు జిల్లా మంగపేట మండలం లోని రాజుపేటలో గల ముసలమ్మ వాగులో కొంతమంది వ్యాపారులు కోళ్ల వ్యర్థాలు మరియు చెత్తను అందులో వేయడంతో ముసలమ్మ వాగు కలుషితం అవుతున్నదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాజుపేట, రమణక్కపేట, వాడగూడెం, బ్రాహ్మణపల్లి, రామచంద్రునిపేటతో పాటు తదితర గ్రామాల నుంచి సైతం ప్రజలు వచ్చి ముసలమ్మ వాగు నీటిని తీసుకొని వెళ్లి త్రాగడానికి ఉపయోగిస్తుంటారు. కానీ కొందరు వ్యాపారులు, ఎవరు లేని సమయంలో వాగులో వ్యర్థ పదార్థాలు వేయడంతో వాగులో నీరు కలుషితం అయి ఆ నీరు త్రాగడంతో అనారోగ్యంకి గురవుతున్నామని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా గ్రామ పంచాయతీ అధికారులు ఈ విషయంపై ద్రుష్టి పెట్టి వాగులో వ్యర్థ పదార్థాలను వేస్తున్న వ్యాపారులపై చర్యలు తీసుకోవడమే కాకుండా, సహజత్వం కోల్పోయిన వాగుకు పునర్జీవం ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.

# చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి



వెంకటాపురం, నూగూరు డిసెంబర్28, సూర్య మేజర్ న్యూస్ ములుగు జిల్లా వెంకటాపురం మండలం అంకన్న గూడెం గ్రామానికి చెందిన బొగ్గుల నవీన్ (33) చేపల వేటకు వెళ్లి దుర్మరణం పాలయ్యాడు. నవీన్ గత కొంత కాలంగా మూర్చ వ్యాధితో బాధపడుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. శనివారం (27వ తేదీ) మధ్యాహ్నం గ్రామస్తులతో కలిసి గ్రామ శివారులోని గోదావరి నది కొరెగడ్డ సమీపంలో ఉన్న నీటిమడుగులో చేపలు పట్టేందుకు వెళ్లిన నవీన్, మధ్యాహ్నం 2 గంటల సమయంలో నీటిలో దిగగానే అకస్మాత్తుగా ఫిట్స్ రావడంతో మోకాళ్ళ లోతు నీటిలో కుప్పకూలిపోయాడు. నీటిలో ఊపిరాడక అక్కడిక క్కడే మృతి చెందాడు. ఈ ఘటనపై మృతుని భార్య బొగ్గుల మౌనిక మేరీ ఆదివారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం తో, పోలీసులు మృతదేహాన్ని నీటిమడుగు నుంచి వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వెంకటాపురం .

# విద్యుత్ ఘాతంతో పాడి ఆవు మృతి



మంగపేట, డిసెంబర్ 28, సూర్య (మేజర్ న్యూస్): మండలంలోని వాగొడ్డుగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోగల లక్ష్మీనర్సాపురంకి చెందిన మడకం రమేష్ పాడి ఆవు ఆదివారం మధ్యా హ్నం విద్యుత్ ఘతానికి గురై మృతి చెందినట్టు బాధితుడు వాపోయాడు. మేత మేస్తు ట్రాన్స్ఫా ర్మర్ కు ఉన్న ఎర్త్ తీగకు తగలడంతో విద్యుత్ సరఫరా అయి అక్కడికక్కడే మృతిచెందినట్టు వివరించారు. దాని విలువ సుమారు 30 వేలు ఉంటుందని పాడి ఆవుపై ఆధారపడి జీవనం సాగి స్తున్న తమకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు విద్యుత్ అధికారులను కోరుతున్నారు. తరుచు చిన్న పిల్లలు, యువకులు సైతం వాలిబాల్ క్రీడ ఆ సమీపంలోనే ఆడుతూ ఉంటారని విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం వహించక ఇటువంటి ఘటనలు పునరా వృతం అవ్వకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు



చిట్యాల, డిసెంబర్ 28 మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీ 141 ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం మండల కేంద్రం లో టౌన్ అధ్యక్షులు గంగాధరి రవీందర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మూలశంకర్ గౌడ్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మూల శంకర్ గౌడ్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ దేశ స్వాతంత్ర కోసం పోరాడి సాధించిందని తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కింది అన్నారు. రాష్ట్రంలోని సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో ప్రజలకు సంక్షేమ పథకంతో పాటు రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, నాయకులు మొకిరాల మధు వంశీకృష్ణ దబ్బెట రమేష్, దొడ్డి కిష్టయ్య, చిలుకల రాయకోమురు, గడ్డం కొమురయ్య, గుండపురెడ్డి రవీందర్ రెడ్డి, కట్కూరి నరేందర్, చిలకల సదానందం, దబ్బేట అనిల్, అల్లకొండ కుమార్, బొట్ల రవి సర్వ శరత్ బాబు, చిలుముల రాజమొగిలి, అలువాల సాంబయ్య, మటిక రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# అధైర్యపడొద్దు అండగా ఉంటా: చల్లా ధర్మారెడ్డి

గీసుగొండ డిసెంబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య)గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి చెందిన బిఆర్ఎస్ అభ్యర్థులు అధైర్య పడొ ద్దని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.ఆదివారం గీసు గొండ మండలం కోనాయిమాకుల,ఊకల్, ఆరెపల్లి,ఎలుకుర్తి, సూర్యతం డా ,కొమ్మాల గ్రామాలలో ఓటమి చెందిన సర్పంచ్ అభ్యర్థులను స్వయం గా కలిసి ఓదార్చారు.ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ.. ఓటమితో అధైర్యపడొద్దని రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజమని అన్నారు.పార్టీ





కోసం పనిచేసే ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.ఓటమికి గల కారణాలను దృష్టిలో ఉంచుకొని రెట్టింపు ఉత్సాహంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.పార్టీలో కొన సాగుతూ పార్టీకి నష్టం కలింగించే చర్యలకు పాల్పడితే సహించేదిలేదని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పోలీస్ ధర్మారావ్,మండల బిఆర్ఎస్ నాయకులు చల్లా వేణుగోపాల్ రెడ్డి,గుర్రం రఘు,అంకిత నాగేశ్వర్, కార్యకర్తలు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు స్వేచ్ఛగా పోలీస్ స్టేషన్ లలో

# ఫిర్యాదు చేస్తున్నారు



**జిల్లాలో నేరాల సంఖ్య తగ్గుముఖం పడుతుంది**

**ఫిర్యాదు దారుల సంఖ్య పెరుగుతుంది**

**డ్రగ్స్ నిర్మూలనకు ప్రత్యేక కృషి**

**సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల ఎంతో ప్రయోజనం ఉంది**

**వార్షిక సమావేశంలో జిల్లా ఎస్పీ సిరి శెట్టి సంకీర్త్**

భూపాలపల్లి, సూర్య ప్రతినిధి డిసెంబర్ 28 మేజర్ న్యూస్: ప్రజలు స్వేచ్ఛగా పోలీస్ స్టేషన్ లలో ఫిర్యాదు చేస్తున్నారని జిల్లాలో నేరాల సంఖ్య తగ్గుముఖం పడుతుందని గత 2024 సంవత్సరంతో పోల్చుకుంటే ఈ సంవత్సరం మొత్తం జిల్లాలో క్రైమ్ రేట్ అదుపులో ఉందని జిల్లా ఎస్పీ సిరి శెట్టి సంకీర్త్ మీడియాకు తెలిపారు ఆదివారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏఎస్పి నరేష్ కుమార్ భూపాలపల్లి, కాటారం డిఎస్పీలు అవిరినేని సంపత్ రావు, సూర్యనారాయణ లతో కలిసి అన్యువల్ ప్రెస్ మీట్ నిర్వహించారు,ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో క్రైమ్ రేటు తగ్గినట్టు వివరాలు వెల్లడించారు,వార్షిక నివేదిక 2025 సంవత్సరం.మన జిల్లాలో రెండు సబ్ డివిజన్లు,4 సర్కిళ్లు మొత్తం 13 పోలీస్ స్టేషన్ లు ఉన్నాయనిజిల్లా వ్యాప్తంగా మొత్తం 2024లో 9681కాగా 2025 లో 10299 పిటిషన్ లువచ్చాయని,ఇందులో 2024 సంవత్సరంతో ఎఫ్ ఐ ఆర్ ఐనవి 3293 కాగా2025 లో 3134 కేసులు నమోదైనాయి ఇందులో వివిధ రకాల దోపిడి, హత్యలు మానభంగాలు కేసులు ఉండగా ఎన్ని చార్జిషీట్ దాకాలు చేశారు ఎంత మందికి శిక్షలు విధించారు.లోక్ అదాలత్ లో ఎన్ని కేసులు రాజీ పడ్డారు,ఎన్ని డిస్పోజ్ ఐనవి లాంటి వివరాలు తెలిపారు.ఇదిలా ఉండగా ఫ్రెండ్లీ పోలీస్,నేర నియంత్రణ అవగాహణ,యువతకు స్పూర్తి,వికాసం, పోలీస్ లు సాధించిన విజయాలు,షి టీమ్ తో విద్యార్థులకు కాన్సిలింగ్ పై అవగాహన, బరోసా సెంటర్ల పనితీరు, జిల్లా వ్యాప్తంగా పోలీస్ స్టేషన్ ల పనితీరు, సీసీటీవీ ట్రాఫిక్ కంట్రోల్, సైబర్ క్రైమ్, గంజాయి,డ్రగ్స్ కంట్రోల్ పై విలేకరుల సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తూ జిల్లా పోలీసు యంత్రంగాన్ని అప్రమత్తంగా చేస్తూ ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేశామన్నారు. అలాగే సరస్వతి పుష్కరాల్లో కూడా జిల్లా పోలీస్ చాలా నిబద్ధతో పనిచేశారని సేవలను కొనియాడారు అలాగే ముందూ ముందు నేరాల నియంత్రణ లో మన జిల్లా టాప్ లో ఉండాలని ఆకాంక్షించారు. రాబోయే మేడారం జాతరకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని జాతరకు వచ్చే భక్తులకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా బందోబస్తు ఏర్పాటు చేస్తామని అన్నారు.



## జడల్ పేట శివారులో

# పెద్దపులి సంచారం

**చిట్యాల పరిసర గ్రామాల**

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు**

**జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**

భూపాలపల్లి సూర్య ప్రతినిధి డిసెంబర్ 28 మేజర్ న్యూస్: జయశంకర్ భూపాలపల్లి జిల్లాచిట్యాల మండలంలో పెద్దపులి సంచారం జరిగినట్లు సమాచారం అందిందని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ చిట్యాల మండలం జడల్పేట శివారు భీష్మ నగర్ ప్రాంతంలో పెద్దపులి ఎద్దుపై దాడి చేసి చంపిన ఘటన చోటుచేసుకుందని ఈ ఘటన నేపథ్యంలో స్థానిక ప్రజలు భయాందోళనకు గురైనప్పటికీ, ఆందోళన చెందవద్దని జిల్లా ఎస్పీ ప్రజలకు భరోసా ఇచ్చారు. గ్రామస్థులు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు రాత్రి సమయాల్లో బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఒంటరిగా అడవుల వైపు లేదా పొలాల వైపు వెళ్లవద్దని, పెద్దపులి కదలికలపై అటవీ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పోలీసు శాఖ నిరంతర నిఘా కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి అనుమానాస్పద కదలికలు గమనించినా వెంటనే పోలీస్ స్టేషన్కు లేదా అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రజల భద్రతకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటామని, పరిస్థితి పూర్తిగా నియంత్రణలోకి వచ్చే వరకు అవసరమైన పోలీస్ బందోబస్తు కొనసాగిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు.

## మీసాల స్వామిదాస్ భౌతిక దేహానికి

## నివాళులర్పించిన ఎమ్మెల్యే నాగరాజు



హనుమకొండ టౌన్, డిసెంబర్ 28 ,మేజర్ న్యూస్ సూర్య: గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 3వ డివిజన్ పరిధిలోని పైడిపల్లి గ్రామానికి చెందిన మీసాల స్వామిదాస్ అనారోగ్యంతో మరణించగా ఆదివారం వారి నివాసానికి వెళ్లి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు. ఎమ్మెల్యే వెంట ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# తుపాకులగూడెంలో ఉచిత వైద్య శిబిరం

కన్నాయిగూడెం, డిసెంబర్ 28(మేజర్ న్యూస్ సూర్య ): ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం తుపాకులగూడెం గ్రామంలో సుష్మిత దంత వైద్యశాల హన్మకొండ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరంను తుపాకులగూడెం నూతన సర్పంచ్ పీరీల స్వప్న, ప్రేమ్ కుమార్ ప్రారంభించారు .ప్రముఖ దంత వైద్యులు సుష్మిత మాడిశెట్టి మరియు నాగరాజు తోట ఆధ్వర్యంలో గ్రామంలోని వృద్ధులు, మహిళలు, చిన్న పిల్లలకు పంటి సంబంధిత వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంకు సుమారుగా గ్రామం నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.








## చోరీలకు పాల్పడుతున్న రాజస్థాన్ కు చెందిన

# అంతర్ రాష్ట్ర ముఠా అరెస్టు

హనుమకొండ, డిసెంబర్ 28, మేజర్ న్యూస్ సూర్య: ఏటీఎం కేంద్రాలకు కన్నం వేసి చోరీలకు పాల్పడుతున్న రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన అంతర్ రాష్ట్ర ముఠా కు చెందిన ఏడుగురు నేరస్థులను సిసిఎస్, కాజీపేట పోలీసులు సంయుక్తంగా పట్టుకొని వీరి నుండి 5లక్షల 10వేల రూపాయల నగదు, రెండు కార్లు, ఏడు సెల్ఫోన్లు, నేరానికి వినియోగించే ఐరన్ ప్లేట్లను , డూప్లికేట్ తాళం చెవులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు అరెస్టు చేసిన నిందితులు: ఆరిఫ్ ఖాన్,ఖారెడా గ్రామము, సర్ఫరాజ్ , బీజ్వాడ నారోక గ్రామము, యం.ఆష్ మహ్మద్, షాపుస్ ఖాన్, మోరేడా గ్రామము, షారూఖాన్, మోరేడా గ్రామము,అస్లాం ఖాన్, మోరేడా గ్రామము, యం.షారుఖాస్, మహావకార్డ్ గ్రామము, సమీర్ ఖాన్, ఖారెడా గ్రామము, పోలీసులు అరెస్టు చేసిన నిందితులందరు మాల్కిడా తాలుకా, అల్వార్ జిల్లా, రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. ఈ అరెస్టుకు సంబంధించి వరంగల్ సెంట్రల్ జోన్ డిసిపి కవిత వివరాలను వెల్లడిస్తూ పోలీసులు అరెస్టు చేసిన నిందితులందరు ఒకే ప్రాంతానికి చెందినవారు కావడంతో వీరి మధ్య పరిచయం ఉండడంతో నిందితులందరు కలిసి మద్యం సేవిస్తూ జల్సాలు చేసేవారని తెలిపారు. ఈ సంపాదన వీరి జల్సాలకు సరిపోకపోవడంతో నిందితులు సులభంగా డబ్బు సంపాదించాలను కున్నారు. ఇందుకోసం ఓ పరిచయస్తుడి ద్వారా ఎస్.బి.ఐ బ్యాంక్కు సంబంధించిన ఏటీయం కేంద్రాల్లో ఏర్పాటు చేసే మిషన్లకు సంబందించి పెట్రో కంపెనీ చెందిన ఏటీఎం మిషన్లో ఉన్న లోపాలను ఈ ముఠా సభ్యులు అధ్యానయం చేయడంతో పాటు, ఏటీఎం మిషన్ తెరుచేందుకు వీలుగా నకిలీ తాళం చెవులను తయారు చేసుకున్నారు. దీనితో ఈ ముఠా ముందుగా పెట్రో కంపెనీ కి చెందిన ఏటీఎం మిషన్ ఉన్న కేంద్రాలకు వెళ్లి సదరు ఏటీఎం కేంద్రంలోకి చోరబడి నిందితులు తమ వుద్ద ఉన్న నకిలీ తాళంతో ఏటీయం మిషన్ ముందు భాగంలో తెరిచి డబ్బులు బయటకు వచ్చే మార్గంలో ఏవరు గుర్తుపట్టని విధంగా ఓ ఇనుప ప్లెటును గమ్ పెట్టి అమర్చేవారు. ఈ విధంగా అమర్చడం ద్వారా బ్యాంక్ ఖాతాదారులు డబ్బు ఏటీయంలో డ్రా చేసుకునే సమయంలో డబ్బు డ్రా అయ్యే మార్గంలో ముఠా ఏర్పాటు చేసిన ఇనుప ప్లెటు కారణంగా ఏటీయం మిషన్ రావల్సిన డబ్బు బయటకు రాకుండా మిషన్ లోపలే నిలిపోవడం జరుగుతుందని తెలిపారు. ఏటీయం మిషన్ నుండి డబ్బు బయటికి రాకపోవడంతో బ్యాంక్ ఖాతాదారుడు మిషన్ సమస్యగా భావించి అక్కడి నుండి వెళ్ళిన అనంతరం, అదే ఏటీయం పరిసర ప్రాంతాల్లో గమనిస్తూ ఉంటూ ఉన్న ముఠా సభ్యులు ఖాతాదారుడు ఏటీయం కేంద్రం నుండి వెళ్ళిపోగానే ఈ ముఠా ఏటీయంలోకి వెళ్ళి తమ వద్ది ఉన్న తాళంతో ఏటీయం తెరచి అందులో నిలిచిపోయిన డబ్బును ముఠా చోరీ చేసేదని పేర్కొన్నారు. ఆ తరువాత ఖాతాదారుడుకి ఏటీయం సెంటర్ నుండి నగదు డ్రా చేసినట్లుగా ఫోన్కు మేసెజ్ రావడం కూడా జరుగుతుంది. ఆ తరువాత ఖాతాదారులు బ్యాంకు కు పిర్యాదు లు




చేయడం జరిగిందన్నారు. ఈ విధంగా నిందితులు రాజస్థాన్ రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో చోరీలకు పాల్పడటం జరిగిందని, ఈ తరహా చోరీలపై బ్యాంక్ అధికారులకు పలు ఫిర్యాదులు రావడంతో బ్యాంక్ అధికారులు పెట్రో కంపెనీ కి చెందిన పాత ఏటీయం మిషన్ స్థానంలో నూతన ఏటీయంలను ఏర్పాటు చేయడం ద్వారా ఈ ముఠా చోరీలు చేసేందుకు అవకాశాలు సన్నగిల్లడంతో ఈ ముఠా సభ్యులు ఈ తరహా ఏటీయం మిషన్లు ఉన్న ఇతర రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, పశ్చిమ బెంగాల్ , కేరళ రాష్ట్రాల్లో మొత్తం 40 కి పైగా చోరీలకు పాల్పడినట్లు తెలిపారు.ఇదే తరహా చోరీలు చేసేందుకు వరంగల్ ట్రై సిటికి రెండు కార్లలో చేరుకున్న ఈ ముఠా ముందుగా నగరంలో పెట్రో ఏటీయం మిషన్లు ఉన్న ఏటీయం కేంద్రాలు గుర్తించి గత నవంబర్ నుండి ఇప్పటి వరకు 7 ఏటీయం కేంద్రాల్లో ముఠా సభ్యులు చోరీలకు పాల్పడి మొత్తం 12లక్షల 10వేల రూపాయల చోరీ చేసినట్లు తెలిపారు. ఇందులో సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలో నాలుగు చోరీలకు పాల్పడగా, కాజీపేట, హన్మకొండ, మీల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఒకటి చోప్పున చోరీకి పాల్పడ్డారు. నగదు పోయిన విషయం ఖాతాదారు సంబంధిత బ్యాంకు లలో పిర్యాదు చేయగా , బ్యాంకు వారు థర్డ్ పార్టీ అయిన ఎటిఎం సెక్యూరిటీ, మెయింటెనెన్స్ చేసే సంస్థ అయిన ఫైనాన్సియల్ సాఫ్ట్ వెర్ సెక్యూరిటీస్ లిమిటెడ్ వాళ్లకు సమాచారం ఇవ్వగా వారు ఈ చోటీలపై పోలీసులకు ఫిర్యాదులు చేసినట్లు పేర్కొన్నారు. అప్రమత్తమైన పోలీసులు, పర్యవేక్షణలో క్రైమ్స్ అదనపు డీసీపీ బాల స్వామి, క్రైమ్ , కాజిపేట్ ఏసిపిలు సదయ్య, ప్రశాంత్ రెడ్డి అధ్వర్యంలో ప్రత్యేక దర్యాప్తు బృందాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలీసులకు అందు బాటులో ఉన్న టెక్నాలజీని వినియోగించుకున్న పోలీసులు నిందితులను గుర్తించి వారిపై నిఘా పెట్టినట్లు తెలిపారు. నిందితులు ఆదివారం ఉదయం కాజీపేట చౌరస్తా ప్రాంతంలోని పెట్రో కంపెనీ కి చెందిన ఏటీయం కేంద్రాల్లో తిరిగి చోరీ చేసేందుకు కార్లలో వచ్చి ఎవరు లేని సమయములో ఏటీఎం డోర్ ఓపెన్ చేసి దానికి స్టికర్ అతికించిన ఐరన్ ప్లేట్ ని బిగిస్తుండగా పోలీసులను చూసి పారిపోవుటకు ప్రయత్నం చేయగా పోలీసులు వెంబడించి పట్టుకోని అదుపులోకి తీసుకోని విచారించగా నిందితులు పాల్పడిన చోరీలను అంగీకరించినట్లు తెలిపారు. వీరిని విచారిస్తున్న క్రమములో వీళ్ళ లాగే కొంత మంది రాజస్థాన్ కు చెందిన యువత ముఠాలుగా ఏర్పడి దేశం లోని వివిధ రాష్ట్రాలలో ఇలాంటి నేరాలు చేస్తున్నారని తెలిసిందని తెలిపారు. ఇలా నేరాలు జరుగుతున్నట్టు బ్యాంకు ఉన్నతాధికారులను వరంగల్ పోలీసులు అప్రమత్తం చేయడం జరిగిందన్నారు.ముఠా సభ్యులను పట్టుకోవడం ప్రతిభ కనబరిచిన పోలీస్ ఉన్నతాధికారులతో పాటు సిసిఎస్ ఇన్స్పెక్టర్ రాఘవేందర్, కాజీపేట్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి, ఏఏఓ సల్మాన్ పాషా, కాజీపేట ఎస్.ఐలు నవీన్కుమార్,లవణ్ కుమార్, సిసిఎస్ ఎస్.ఐ శ్రీనివాస్ రాజు, హెడ్ కానిస్టేబుళ్లు మహేశ్వర్, శ్రీనివాస్ కానిస్టేబుళ్లు విష్ణు, కుమారస్వామి, శ్రీధర్, హన్మంతు, వినోద్ లను వరంగల్ పోలీస్ కమిషనర్ అభినందించి రివార్డులను అందజేశారు.

## మద్దులపల్లి ఉప సర్పంచ్ పాడి రమేష్ ను సన్మానించిన మేదరి సంఘం నాయకులు



కాటారం, డిసెంబర్ 28, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలంలో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో మద్దులపల్లి ఉప సర్పంచ్ గా ఎన్నికైన పాడి రమేష్ ని. మేదరి సంఘం నాయకులు శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా మేదరి సంఘం అధ్యక్షులు గైని రమేష్, ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రేపాల వేణుగోపాల్, జిల్లా ఉపాధ్యక్షులు పాడి రమేష్, కాటారం మండల అధ్యక్షులు పాడి రాజయ్య, కాటారం మండల ప్రధాన కార్యదర్శి మదిరే రమేష్, కోశాధికారి రేపాల రాజేశ్వర్, సంయుక్త కార్యదర్శి చిలువేరు రాజస్వామి, పాడి రాజేందర్, దీకొండ నరేందర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన వార్డు సభ్యులు



మహాదేవపూర్ డిసెంబర్ 28 మేజర్ న్యూస్ సూర్య: మహాదేవపూర్ మండలంలోని సూరారం గ్రామపంచాయతీలో నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులు మర్యాదపూర్వకంగా ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ను కలిశారు. సూరారం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ కార్యకర్త ఓడేటి రవీందర్ రెడ్డి మంత్రి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. రవీందర్ రెడ్డిని పార్టీలకు ఆహ్వానించి కాంగ్రెస్ కండువా కప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రిని కాలిసిన వారిలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ములకల రమేష్ రెడ్డి, ఓడేటి లచ్చిరెడ్డి నాగుల అశోక్ రెడ్డి చల్ల మహేష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం



మహా ముత్తారం డిసెంబర్ 28 మేజర్ న్యూస్ సూర్య: ఏఐసీసీ మరియు టీపీ సీసీ పిలుపు మేరకు రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు మరియు టీపి సిసి ప్రధాన కార్యదర్శి శీను బాబు ఆదేశాల మేరకు మహా ముత్తారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పక్కల సడవలి ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం, వేడుకలు ఆదివారం జెండా ఎగరవేసి ఘనంగా నిర్వహించారు అనంతరం కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ గారి పేరు తొలగించడం పై నిరసన కార్యక్రమం నిర్వహించారు ఈ దేశానికి స్వతంత్రం తీసుకురావడంలో ఆనాటి బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా అనేక స్వాతంత్ర ఉద్యమాల్లో పాల్గొని దేశాన్ని ఒక తాటిపైకి తీసుకువచ్చి స్వతంత్రం రావడంలో ముఖ్యపాత్ర పోషించినటువంటి మహాత్మా గాంధీ చేసిన సేవలను గుర్తించి జాతిపితిగా పిలుచుకోవడం జరుగుతుంది అలాంటి మహానాయకుని ఆలోచన విధానాలు ముందుకు తీసుకువెళ్లాలని ఆలోచనతో 2004 సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారం ఉన్న సమయంలో శ్రీమతి సోనియా గాంధీ నేతృత్వంలో అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ ఆధ్వర్యంలో ప్రారంభించిన టువంటి మహాత్మా గాంధీ జాతీయా ఉపాధి హామీ పథకం. పథకాన్ని ఈరోజు కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేయాలనే ఒక దురుద్వేష ధోరణితో మహాత్మా గాంధీ పేరును తొలగించాలని కేంద్ర ప్రభుత్వం చూస్తుందని దాన్ని నిరసిస్తూ ఆదివారం మండల కేంద్రంలో నిరసన తెలిపారు మాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా పల్లెలలో గ్రామాలలో వందరోజుల ఉపాధి హామీ కల్పించడమే కాకుండా వంద రోజులు కూలీలకు వేతనాలు కూడా చెల్లించడం జరుగుతుందని ఈ పథకం ద్వారా అనేకమంది నిరుపేద ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు చేయూతనివ్వడమే కాకుండా గ్రామాలలో కుంటలు చెరువులకు బాగు చేసుకోవడంతో పాటు రహదారుల నిర్మానానికి కూడా జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించుకోవడం జరుగుతుంది ఇట్టి గొప్ప పథకాన్ని ప్రజలకు చేరువలో ఉన్నటువంటి పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఏర్పాటు చేసినటువంటి పథకాన్ని పేరు మార్చి ఈ పథకాన్ని రద్దు చేయాలని ఆలోచనతో కేంద్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుందని వెంటనే కేంద్ర ప్రభుత్వం తొలగించినటువంటి మహాత్మా గాంధీ పేరును చేర్చాలని ఈ పథకాన్ని నిరంతరం ఇదేవిధంగా కొనసాగించాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మిస్సవ కార్యక్రమంలో డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో, పిసిసి నెంబర్ బెల్లంకొండ కిష్టయ్య, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు జాటోత్ వంశరాజ్, మహిళా మండల అధ్యక్షురాలు సుజాత, ఏఎంసి డైరెక్టర్ పాగే రాజయ్య,మండల ప్రచార కమిటీ కార్యదర్శి చకినాల రాజు,మహా ముత్తారం సర్పంచ్ కొండ గొర్ల బాపు, ఉప సర్పంచ్ రాం నేని పూజిత, యమన్పల్లి సర్పంచ్, అట్టెం రమేష్, రెడ్డిపల్లి సర్పంచ్, సగూలం. అనసూర్య, నర్సింగాపూర్ సర్పంచ్ ఎన్నం సునీత నరేష్ గండి కామారం సర్పంచ్,సత్యం, స్తంభంపల్లి పీకే సర్పంచ్, చీపురు రాజక్క, ప్రేమనగర్ సర్పంచ్ రాజు నాయక్, కొర్లకుంట సర్పంచ్, కోట రజిత రామనారాయణ, రేగూల గూడెం సర్పంచ్ బుక్యా తిరుపతమ్మ, బోర్లగూడెం ఉప సర్పంచ్ సాంబశివారెడ్డి, మహాముత్తారం మాజీ ఉపసర్పంచ్ మధుకర్,వార్డు మెంబర్ రాజేందర్, మాంతమ్మ , నితిన్,బీసీ సెల్ మండల ఉపాధ్యక్షుడు ముక్కెర రాజు, మహా ముత్తారం గ్రామ యూత్ అధ్యక్షులు మాడెం ప్రసాద్, సీనియర్ నాయకులు తాటి లచ్చయ్య, గడ్డం లింగయ్య, మార్క బాపు, జాడిబాపు, సుదాటి సుగుణాకర్ రావు, ప్రధాన కార్యదర్శి మేకల మల్లయ్య, కార్యదర్శి మోత్కూరు రవి, నాయకులు, నూకల రవి, హర్షవేణి రమేష్, జాడి ఓ దలు, చిట్టూరి అశోక్, నీలం రవి, మొక్క నరసయ్య, ఎర్నేని నరసయ్య, యువజన కాంగ్రెస్, రజాకర్ నాయకులు, మారు పాక రాజేంద్రప్రసాద్, ఏనుగు రాజేందర్, కొండ గొర్ల అశోక్, మంద జనార్ధన్, మహిళా నాయకురాలు బౌతు రమ్య, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే పేదల సంక్షేమం

### గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవిచందర్,
### పీఆర్ రాష్ట్ర డైరెక్టర్ భగవాన్ రెడ్డి
### ఘనంగా పార్టీ ఆవిర్భావ వేడుకలు

ములుగు, డిసెంబర్ 28, మేజర్ న్యూస్ సూర్య : కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు సంక్షేమ పథకాల అమలు సాధ్యమని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, పంచాయతీరాజ్ రాష్ట్ర డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకం పేరు మార్చి అన్యాయం చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ములుగులో పట్టణ అధ్యక్షుడు చింతనిప్పుల భిక్షపతి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం దేశ స్వాతంత్ర్య పోరాటానికి బాటలు వేసిందని, పరాయి పాలన నుంచి దేశాన్ని విముక్తి చేసిన ఘనత కాంగ్రెస్ నాయకులకే





దక్కుతుందన్నారు. దేశ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేసిన కాంగ్రెస్ నేతలు తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి ప్రజలకు ఇచ్చిన ఘనతను గుర్తుచేశారు. అనంతరం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి పేరు మారుస్తూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ఏకపక్షంగా ఆమోదించడాన్ని నిరసిస్తూ గాంధీ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దేశ ప్రజలు బీజేపీ కేంద్ర ప్రభుత్వ పరిపాలనపై విసుగు చెందారని, పెద్ద వ్యాపారవేత్తలకు మాత్రమే మేలు చేసే విధానాలను అవలంభిస్తున్న కేంద్రానికి రాబోయే రోజుల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎండీ.చాంద్ పాషా, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వంగ రవి, నాయకులు జక్కుల రేవంత్, ఇమ్మడి రమేష్, గుంటోజు శంకరయ్య, గందె శ్రీను, ఇమ్మడి రాజు, బండి శ్రీను, ఇస్సార్ ఖాన్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గుంటోజు పావని, తదితరులు పాల్గొన్నారు.



# సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడిగా అజ్మీర కిషన్ నాయక్

### అభినందనలు తెలిపిన ఫోరం సభ్యులు

కాటారం, డిసెంబర్ 28, మేజర్ సూర్య న్యూస్: సర్పంచ్ ల ఫోరం కాటారం మండల అధ్యక్షుడిగా శంకరంపల్లి సర్పంచ్ అజ్మీర కిషన్ ను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు . మండల సమగ్ర అభివృద్ధి గ్రామాల పురోభివృద్ధి, ప్రజల సంక్షేమం మంచి పరిపాలన సాధ్యమయ్యే విధంగా సమిష్టి కృషిని మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పోరం సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా అజ్మీర కిషన్ నాయక్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన మంత్రి శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుదిల్ల శ్రీను బాబుకు, పోరం సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తానని, ప్రభుత్వం అందిస్తున్న పథకాలను గ్రామాల అభివృద్ధికి వినియోగించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. సర్పంచులకు ఎటువంటి సమస్యలు వచ్చిన ముందుండి పోరాడుతానని హామీ ఇచ్చారు. మండల సర్పంచ్ ల పోరం బాధ్యతను అప్పగించడంతో తనపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాటారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, తెప్పెల దేవేందర్ రెడ్డి, కుంభం రమేష్ రెడ్డి,సర్పంచులు బాల్నే జగదీష్ రెడ్డి, చిటూరి మహేష్ గౌడ్, కోడిపెల్లి పద్మా రాము, కాల్వ రాజయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

### మల్హర్ లో ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు



మల్హర్,డిసెంబర్ 28 మేజర్ న్యూస్ సూర్య : మల్హర్ రావు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను టిపిసిసి రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, టిపిసిసి రాష్ట్ర ప్రదాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు ఆదేశాల మేరకు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన తాడిచర్ల లో గ్రామ శాఖ అధ్యక్షులు కేసారపు చంద్రయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం కేక్ కట్ చేసి. వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ దండు రమేష్, తాడిచెర్ల నూతన సర్పంచ్ బండి స్వామి, ఉప సర్పంచ్ బొబ్బిలి రాజు గౌడ్, కొయ్యురు సర్పంచ్ కొండ రాజమ్మ, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐత రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ దన్నపనేని అశోక్ రావు, మాజీ ఫాక్స్ వైస్ చైర్మన్ మల్కా సూర్య ప్రకాష్ రావు, మాజీ ఎంపీటీసీ తిర్రి సమ్మయ్య గౌడ్, వార్డు సభ్యులు ఇందారపు చంద్రయ్య, వొన్న తిరుపతి రావు, తిర్రి అశోక్ గౌడ్, పైడాకుల దేవేంద్ర సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు దనపునేని సురేష్ రావు, ఆకుల శ్రీనివాస్, ఇందారపు ప్రభాకర్, ఇందారపు శివ కుమార్, బొబ్బిలి నరేశ్, బిర్నేని దుర్గ ప్రసాద్, మేరుగు రాజయ్య, పల్లేర్ల మధు, రాకేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పేరు మార్చడం గాంధీని అవమానపర్చడమే


### తీవ్రంగా ఖండించిన ఎన్ఆర్ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దండు రమేష్

### తాడిచెర్ల లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన, నిరసన



మల్హర్, డిసెంబర్ 28 మేజర్ న్యూస్ సూర్య : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మార్చడం జాతిపిత మహాత్మా గాంధీని అవమానపరిచడమేనని ఎంజిఎన్ఆర్ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దండు రమేష్ ఆరోపించారు. ఆదివారం టిపిసిసి ఇచ్చిన పిలుపు మేరకు ఐటీ పరిశ్రమ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబుల ఆదేశాల మేరకు మండల కేంద్రమైన తాడిచెర్లలో ఉపాధి హామీ పేరు మార్పుపై కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున నిరసన ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ ఘార్ అండ్ అజివిక కమిషన్ గ్రామీణ్ విబి జీ రాంజీ అనే పేరు పెట్టడంపై బీజేపీ ప్రభుత్వం జాతిపిత మహాత్మా గాంధీని భారతదేశాన్ని అవమానపరచడమే అవుతుందని ఆరోపించారు. బిజెపి ప్రభుత్వం పెట్టిన విబి జి రామ్ జి పేరును బేసరత్తుగా వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. 2005 వ సంవత్సరంలో అప్పటి మన్మోహన్ సింగ్ ప్రభుత్వం పేద ప్రజల కోసం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని తీసుకువచ్చి చట్టం చేయడం జరిగిందని 20 సంవత్సరాల నుండి దేశవ్యాప్తంగా అన్ని గ్రామాలలో పేద కూలీల కోసం 100 రోజుల కరువు పనిని ఇప్పుడున్న బిజెపి కేంద్ర ప్రభుత్వం కుట్ర చేసి మహత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి విబి జి రామ్ జీ తీసుకురావడం హేయమైన చర్య అని ఖండించారు. ఇది వ్యవసాయ కూలీలకు ఉపయోగ పడే పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు చేసే కుట్రలో భాగమే అని ఆరోపించారు. వెంటనే బేషరతుగా పేరు మార్పును వెనక్కి తీసుకోవాలని లేకపోతే దేశవ్యాప్తంగా అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఐత రాజిరెడ్డి, తాడిచెర్ల సర్పంచ్ బండి స్వామి, ఎడ్లపల్లి సర్పంచ్ జంగిడి శ్రీనివాస్, కొయ్యూరు సర్పంచ్ కొండ రాజమ్మ, తాడిచెర్ల ఉప సర్పంచ్ బొబ్బిలి రాజు గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు కేసారపు చంద్రయ్య, వార్డు సభ్యులు ఇందారపు చంద్రయ్య, వొన్న తిరుపతి రావు, తిర్రి అశోక్ గౌడ్, పైడాకుల దేవేంద్ర సమ్మయ్య, మాజీ సర్పంచ్ దన్నపనేని అశోక్ రావు, మాజీ ఎంపీటీసీ తిర్రి సమ్మయ్య, మాజీ ఫాక్స్ వైస్ చైర్మన్ మల్కా సూర్య ప్రకాష్ రావు, నాయకులు బండి రాజయ్య, దనపునేని సురేష్ రావు, ఆకుల శ్రీనివాస్, ఇందారపు ప్రభాకర్, ఇందారపు శివ కుమార్, కటకం నరేష్, దుర్గ ప్రసాద్, పల్లేర్ల మధు, మేరుగు రాజయ్య, రాజేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# బంగ్లాదేశ్ లో హిందువుల దాడిపై నిరసన




కాటారం, డిసెంబర్ 28, మేజర్ సూర్య న్యూస్: బంగ్లాదేశ్ లో హిందువుల పై జరుగుతున్న మరణ హోమాన్ని నిరసిస్తూ ఆదివారం విశ్వహిందూ పరిషత్, అయ్యప్ప స్వాములు కాటారం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ నాయకులు, అయ్యప్ప స్వాములు మాట్లాడుతూ పలు ఇతర దేశాలలో హిందువులపై పైశాచికంగా ఉన్మాది చర్యలకు పాల్పడడం హేయమన్నారు. బంగ్లాదేశలో హిందూ యువకుడిని పెట్రోల్పోసీ తగలబెట్టడం దారుణమన్నారు. ఇటువంటి సంఘటనలను ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు. ఇప్పటికైనా హిందువులంతా మేల్కొని ఐక్యంగా ఉంటూ ప్రజాస్వామ్య బ ద్ధంగానే ప్రతిఘటించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బాధిత హిందువులకు న్యాయం చేయాలన్నారు. అంతర్జాతీయ సమా జం వెంటనే జోక్యం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షులు కొట్టే శంకరయ్య, కోశాధికారి కామిడి శ్రీనివాస్ రెడ్డి, బిజెపి నాయకులు డాక్టర్ రఫీ, ఆర్ఎస్ఎస్ సేవకులు రాజగోపాల్, సంతోష్, అయ్యప్ప స్వాములు సత్యం, కొట్టే రాజేశం, తిరుపతి , రంజిత్ ఇతరులు పాల్గొన్నారు.




# సీఐటీయూలో100 మంది ఆటో డ్రైవర్లు, చేరిక

వెంకటాపురం నూగూరు డిసెంబర్ 28 సూర్య మేజర్ న్యూస్ ములుగు జిల్లా వెంకటాపురం మండల లో సిఐటియు పోరాటాలకు ఆకర్షితినిధులైన సుమారు 100 మంది ఆటో డ్రైవర్లు, ఓనర్లు ఆదివారం నాడు సిఐటియు ఆటో యూనియన్ లో చేరారు ఈ సందర్భంగా సిఐటియుమండల కార్యదర్శి కట్ల నరసింహాచారి మాట్లాడుతూ కార్మికుల కోసం సంఘం నిరంతరం పోరాటాలు ఉద్యమాలు చేస్తుందని, ఎల్లవేళలా ఆటో సంఘానికి సిఐటియు అండగా ఆటో కార్మికుల కోసం సంక్షేమ పథకాలను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు యూనియన్ అధ్యక్షులుగా బట్ట సుధాకర్, కార్యదర్శిగా జి, సమ్మయ్య, ఉపాధ్యక్షులుగా బద్ది అశోక్, కోశాధికారిగా విజయ్, చింత హరికృష్ణ, రమేషు తదితరులు పాల్గొన్నారు.




# గురుకుల ప్రవేశ దరఖాస్తులకు ఆహ్వానం



కాటారం, డిసెంబర్ 28, మేజర్ సూర్య న్యూస్:తెలంగాణ సాంఘిక సంక్షేమ పాఠశాల కాటారం ప్రిన్సిపాల్ ఎన్ నాగలక్ష్మి పత్రిక ప్రకటనలు తెలిపారు. 2026-2027 విద్యా సంవత్సరానికి గాను ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ గురుకుల పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం లో 5వ తరగతి ప్రవేశాలకు, అలాగే 6 నుండి 9వ తరగతి వరకు మిగిలిన సీట్లకు దరఖాస్తులు ఆహ్వాని స్తున్నారు. ఆసక్తిగల విద్యార్థులు 2025 డిసెంబర్ 21 నుండి 2026 జనవరి 21 వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 22న ఉదయం 11 నుండి 1 గంట వరకు నిర్వహించబడుతుంది. పూర్తి వివరాలకు ఆయా సంక్షేమ శాఖ వెబ్సైట్లను సందర్శించాలని కోరారు. అదనపు సమాచారం కోసం 040 23391598,040 24734899 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు. గురుకులాల్లో విద్యతో పాటు ఉచిత భోజనం, పుస్తకాలు, దుస్తులు, షూస్, లైబ్రరీ, కంప్యూటర్ విద్య, క్రీడా సదుపాయాలు ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు.

## యూరియా యాప్ ను విజయవంతం చేయడంలో

# రైతులు సహకరించాలి

### అధికారులు రైతులకు అందుబాటులో ఉండి యాప్ బుకింగ్ పై అవగాహన కల్పించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద




వరంగల్ ,డిసెంబర్ 28 ,మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వం రైతుల సౌకర్యార్థం ప్రవేశపెట్టిన యూరియా యాప్ ను విజయవంతం చేయడంలో రైతులు సహకరించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. ఈ నెల 29వ తేదీ సోమవారం నుండి వరంగల్ జిల్లాలో అమ లులోకి రానున్న యూరియా యాప్ ను సమర్థవంతంగా అమలు చేయడంపై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఆదివారం కలెక్టరేట్ నుండి జిల్లా వ్యవసాయ శాఖ అధికారులతో జూమ్ మీటింగ్ నిర్వహించారు. జూమ్ మీటింగ్ లో జిల్లాలోని వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, ఏడీఏలు, వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూరియా యాప్ నిర్వహణలో వ్యవసాయ శాఖ, ఎరువుల డీలర్ల పాత్రను కలెక్టర్ కూలంకుశంగా వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఆండ్రాయిడ్ వర్షన్ స్మార్ట్ ఫోన్ ఉన్న రైతులు ముందుగా గూగుల్ ప్లే స్టోర్లో ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ అని టైప్ చేసి యూరియా యాప్ను డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. సొంత భూమిలో సాగు చేస్తున్న రైతులు, కౌలు రైతులు, నాన్-డీఏస్ రైతులు తమ సెల్ ఫోన్ నెంబర్ లేదా ఆధార్ నెంబర్ ద్వారా లాగిన్ అయి, యాసంగి 2025-26లో సాగు చేయనున్న పంట వివరాలను నమోదు చేయాలని తెలిపారు. పంట వివరాలు నమోదు చేసిన అనంతరం జిల్లాలోని ఎరువుల డీలర్ల జాబితా, వారి వద్ద అందుబాటులో ఉన్న యూరియా బస్తాల స్టాక్ వివరాలు యాప్లో కనిపిస్తాయని, సాగుకు అవసరమైన యూరియాను దఫాల వారీగా బుక్ చేసుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. యూరియా బుకింగ్ అనంతరం రైతుకు ఒక బుకింగ్ ఐడి నెంబర్ లభిస్తుందని అన్నారు. రైతులు ఆ బుకింగ్ ఐడి నెంబర్తో పాటు ఆధార్ కార్డు, పట్టాదారు పాస్బుక్ తీసుకుని తాము యూరియా బుక్ చేసుకున్న డీలర్ వద్దకు వెళ్లి యూరియా పొందవచ్చని తెలిపారు. అయితే యూరియా స్లాట్ బుకింగ్కు సంబంధించిన బుకింగ్ ఐడి కేవలం 24 గంటలపాటు మాత్రమే చెల్లుబాటు అవుతుందని, ఆ తరువాత అది చెల్లదని తెలిపారు. ప్రభుత్వం రైతుల సౌకర్యార్థం ప్రవేశపెట్టిన ఈ యూరియా యాప్ను విజయవంతం చేయడంలో రైతులు సహకరించాలని కలెక్టర్ కోరారు. అలాగే వ్యవసాయ శాఖ అధికారులు, వాలంటీర్లు నేటి నుండి క్షేత్రస్థాయిలో రైతులకు అందుబాటులో ఉండి, యూరియా యాప్ ద్వారా బుకింగ్ ప్రక్రియపై అవగాహన కల్పించాలని, స్లాట్ బుకింగ్లో సహాయకారిగా ఉండాలని ఆదేశించారు. యాప్ ద్వారా యూరియా స్లాట్ బుకింగ్ సమయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, అన్ని స్థాయిల అధికారులు అప్రమత్తంగా ఉండి సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు.




## ముక్కోటికి ముస్తాబవుతున్న

# బుగులు వెంకన్న ఆలయం



స్టేషన్ ఘనపూర్ (చిల్పూర్), డిసెంబర్ 28,మేజర్ న్యూస్ (సూర్య): జనగామ జిల్లా చిల్పూర్ మండల కేంద్రంలోని శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఈ నెల 30 న జరిగే ముక్కోటి వైకుంఠ ఏకాదశికి సర్వం సిద్ధం చేస్తున్నట్లు ఈవో లక్ష్మీ ప్రసన్న ఒక ప్రకటనలో తెలిపారు.ఆరోజున ఆలయంలో పుష్పాలంకరణ, విద్యుత్ దీపాలంకరణ,చలువ పందిళ్లు, దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా క్యూలైన్లు, మంచినీటిసౌకర్యం, ఆర్టీసీ బస్ సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మెన్ పొట్లపల్లి శ్రీధర రావు రావు,ఈఓ లక్ష్మీ ప్రసన్న,జూనియర్ అసిస్టెంట్ కె.మోహన్ ,ముఖ్య అర్చకులు బి. రవిందర్ శర్మ,అర్చకులు సౌమిత్రి రంగచార్యులు ,కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు కలెక్టరేట్ లో ప్రజావాణి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్, డిసెంబర్ 28, మేజర్ న్యూస్ సూర్య: ఈ నెల 29 సోమవారం ఉదయం 10.30 గంటలకు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ డాక్టర్ సత్య శారద నేడొక ప్రకటనలో తెలిపారు.జిల్లావాసులు ప్రజావాణి ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యల పరిష్కరించు కోవాలని కలెక్టర్ కోరారు.

# అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

### స్థానిక కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో ఘనంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



తొర్రూరుడిసెంబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య): అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, తొర్రూరు పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ లు అన్నారు. ఆదివారంకాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ జెండాను పట్టణ అధ్యక్షుడు రాజశేఖర్ ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూబ్రిటిష్ పాలన నుండి దేశాన్ని విముక్తి చేసిన పార్టీ కాంగ్రెస్ అని,దేశ ప్రజల కోసం పుట్టిన పార్టీని కాపాడుకోవాలన్నారు.దేశ స్వాతంత్ర్య పోరాటంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు ఎనలేనివన్నారు.



కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తీసుకువచ్చిన ఉపాధి హామీ పథకం వల్ల గ్రామీణ పేదలకు ఉపాధి లభించిందని తెలిపారు. బీజేపీ ప్రభుత్వం తీసుకు వస్తున్న నూతన ఉపాధి హామీ పథకం పేదలకు నష్టం చేసేలా ఉందని విమర్శించారు.పేదల కోసం నిలబడిన పార్టీ.. కాంగ్రెస్ మాత్రమేనని, ప్రజల సమస్యలపై కాంగ్రెస్ ఎప్పుడూ పోరాటం చేయడంలో ముందుంటోందని తెలిపారు. అన్ని వర్గాల ప్రజల కోసం ఆలోచించే పార్టీ కాంగ్రెస్ పార్టీయేనని తెలిపారు.కాంగ్రెస్ ఒక సిద్ధాంతమని, అది ఎప్పటికీ నశించదని తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు అన్ని వర్గాల ప్రజలకు ఆమోదయోగ్యంగా ఉన్నాయన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెదగాని సోమయ్య,చాపల అనిత బాపురెడ్డి,గంజి విజయపాల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పింగిలి ఉష,వివిధ గ్రామాల సర్పంచ్ లు బానోత్ శీను, బంగారు రమేష్, భానోత్ బిక్షపతి, నాయకులు గుండాల నరసయ్య, చిత్తలూరి శ్రీనివాస్,మంగళపల్లి రామచంద్రయ్య, గూడెల్లి రామచంద్రయ్య,దొంగరి శంకర్, రాజేష్ యాదవ్,ప్రవీణ్ యాదవ్, దేవేందర్ రాజు,జలీల్, వెలుగు మహేశ్వరి,నడిగడ్డ శ్రీనివాస్, ముద్దసాని సురేష్,కుషాల్, ఎనగందుల శీను, మనోహర్, అనిత, రాణి, ఉపేంద్ర,అరవింద్, భవాని,చిదిరాల రవి, రవీందర్, రాజు, నడిగడ్డ మధు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ 141వ దినోత్సవ వేడుకలు



కన్నాయిగూడెం, డిసెంబర్ 28(మేజర్ న్యూస్ సూర్య ): ఆదివారం రోజున మంత్రివర్యులు సీతక్క ఆదేశాల మేరకు డీసీపీ అధ్యక్షులు పైడకుల అశోక్, మరియు యువనేత కుంజా సూర్య సూచనలతో కన్నాయిగూడెం కాంగ్రెస్ పార్టీ పిలుపుతో బుట్టాయిగూడెం గ్రామం లో కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జి జాడి రాంబాబు (బుట్టాయిగూడెం సర్పంచ్ )ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అనంతరం సర్పంచ్ రాంబాబు మాట్లాడుతూ ముందుగా పిల్లలకు స్వీట్స్ పంపిణీ చేసి కాంగ్రెస్ పార్టీ స్థాపించిన దగ్గర నుండి కాంగ్రెస్ పార్టీ కష్టాలు నష్టాలు పార్టీ బలోపేతం స్వాతంత్రం తెచ్చి తెలంగాణ ఇచ్చిన ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి గ్రామంలో అభివృద్ధి చెందుతూ ముందుకు వెళ్తం దని, ఇంకా ముందు ముందు రానున్న యువతరం కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు తెలుసుకొని కాంగ్రెస్ పార్టీ గొప్పతనం కాంగ్రెస్ చేసిన అభివృద్ధి ప్రజలకు తెలియజేసి యువత రాబోయే రోజుల్లో అందరు మంచి హోదాలో ఉండి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలనీ కోరారు ఈ కార్యక్రమం మండలం కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వివిధ హోదాల నాయకులు తదితరులు పాల్గొన్నారు



## ఉపాధి హామీ పథకం పై కేంద్ర ప్రభుత్వం కుట్ర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన



గణపురం, డిసెంబర్ 28 మేజర్ న్యూస్ సూర్య:కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేకం విధానాలను అమలు చేస్తూ ఉపాధి పథకం చట్టం మార్పుపై కుట్ర చేస్తుందని కాంగ్రెస్ పార్టీనిరసన కార్యక్రమం చేపట్టింది. ఏఐసీసీ టీపీసీసీ డిసిసి అధ్యక్షులు బట్టు కర్ణాకర్ శాసన సభ్యులుగండ్ర సత్తన్న ఆదేశాలతో ప్రకారంకేంద్రప్రభుత్వం గత19సంవత్సరాలు దిగ్విజ యంగా దేశవ్యాప్తంగా ప్రజా పథకం మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి గ్రామీణ హామీ పథకం) మహాత్మ గాంధీ పేరును మార్పు వికసిత్ గ్యారెంటీ ఫర్ రోజ్గార్ అండ్ అజీవిక కమిషన్(విబిజి -రామ్జి)గా,కేటాయింపులలో మార్పు వికాసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజుగా అండ్ ఆజీవి కమిషన్ గా (వి బి జి-రామ్జిచేస్తున్నందుకు నిరసన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే మార్పును రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్ ఆధ్వర్యంలో నిర్వహించగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తాజా సర్పంచులు యువజన కాంగ్రెస్ నాయకులు మైనార్టీ సెల్ అధ్యక్షులు వార్డు మెంబర్లు, సీనియర్ నాయకులు యువకులు పాల్గొన్నారు.

## పెద్దతూండ్ల లో ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

### జెండా ఆవిష్కరించిన సర్పంచ్, మాజీ ఎంపిపి



మల్హర్ డిసెంబర్ 28 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని పెద్దతూండ్ల గ్రామంలో ఆదివారం టిపిసిసి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, టిపిసిసి రాష్ట్ర ప్రదాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ 141 వ వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా పెద్ద తుళ్ళ గ్రామ నూతన సర్పంచ్ బండారి నర్సింగరావు మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహల్ రావు, ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మంత్రి రాజసమ్మయ్య, వార్డు సభ్యులు బండ విష్ణువర్ధన్ రెడ్డి, బియ్యని రాజమౌళి, కందుగుల సమ్మక్క- శేఖర్, జంబోజు సంధ్యారాణి-రవిందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వెంకటాపురంలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

వెంకటాపురం, నూగూరు డిసెంబర్ 28, సూర్య మేజర్ న్యూస్: ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రము లో ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్ ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఎగురవేశారు. మిఠాయిలు పంపిణీ చేసి కాంగ్రెస్ పార్టీ ఆవశ్యకత గురించి వివరించారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పనిచేస్తుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ పీఏసీఎస్ చైర్మన్ చిడెం మోహన్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిడెం సాంబశివరావు, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మన్యం సునీల్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిట్టం సాయి, వెంకటాపురం సర్పంచ్ తాటి సరస్వతి, మరికాల సర్పంచ్ కుర్సం కన్నయ్య, సీనియర్ నాయకులు మద్దుకూరి ప్రసాద్, సీతాదేవి, వి. సత్యనారాయణ, కాల్వ సుందర్రావు, పి. మురళి, రవి, డర్రా రవి, గుండమల్ల కిరణ్, ఉప్పల హరి, డి. నాగరాజు, పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.









# తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ



## మండలాధ్యక్షుడు,సర్పంచ్ జూలుకుంట్ల శిరీష్ రెడ్డి

స్టేషన్ ఘనపూర్, డిసెంబర్ 28,మేజర్ న్యూస్(సూర్య):తెలంగాణా రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని మండలాధ్యక్షుడు,సర్పంచ్ జూలుకుంట్ల శిరీష్ రెడ్డి అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ జెండాను శిరీష్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. దేశాభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే జరుగుతుందని పేర్కొన్నారు.గ్రామ గ్రామాన కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ నీల వెంకటేశ్వర్లు,మాజీ జడ్పిటిసి భూక్య స్వామినాయక్, నాయకులు అంబటి కిషన్ రాజు,గట్టు రమేష్ గౌడ్,గట్టు కొటేశ్వర్, జీడీ రమేష్, గుట్టు మనోహర్, నక్క పాపయ్య,దుబాయ్ ఎల్లయ్య, గట్టు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్లోబల్ యూత్ కాంక్లేవ్, మిథిలా గ్లోబల్ అవార్డ్ అందుకున్న అరవింద్ సాయి




భూపాలపల్లి రూరల్ డిసెంబర్ 28 మేజర్ న్యూస్ సూర్య:బీహార్ రాష్ట్రం మధుబని లో అయాచి నగర్ యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్లోబల్ యూత్ కాంక్లేవ్, మిథిలా గ్లోబల్ అవార్డ్ ను తెలంగాణ రాష్ట్రం నుండి జయశంకర్ భూపాలపల్లి జిల్లా కు చెందిన రామగిరి అరవింద్ సాయి అందుకున్నారు.అరవింద్ సాయి రంగారెడ్డి జిల్లా ఘట్కేసర్ లోని శ్రీ నిధి ఇంజనీరింగ్ కళాశాలలో బీ.టెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్నారు.ఎన్.ఎస్.ఎస్ లో విశిష్ట సేవలు అందించినందుకు గాను రాష్ట్రం నుండి ఏకైక వ్యక్తిగా అరవింద్ సాయి మిథిలా గ్లోబల్ అవార్డ్ కు ఎంపిక కావడం విశేషం.రెండు రోజుల క్రితం బీహార్ రాష్ట్రం మధుబని లో జరిగిన కార్యక్రమంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత శివన్ పాశ్వాన్ చేతుల మీదుగా రామగిరి అరవింద్ సాయి మిథిలా గ్లోబల్ అవార్డ్ ను అందుకున్నారు.రామగిరి అరవింద్ సాయి స్వస్థలం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాగా, వారి తండ్రి జయశంకర్ భూపాలపల్లి జిల్లా స్వర్ణకార సంఘం జిల్లా అధ్యక్షులుగా సేవలందిస్తున్నారు.రామగిరి అరవింద్ సాయికి మిథిలా గ్లోబల్ అవార్డ్ రావడం పట్ల కుటుంబ సభ్యులతో పాటు జిల్లా లోని స్వర్ణకారులు, యువజన సంఘాలు పలువురు అభినందనలు తెలిపారు.

# ఫోటోగ్రాఫర్స్ నూతన మండల కమిటీ ఎన్నిక



టేకుమట్ల డిసెంబర్ 28 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల ఫోటోగ్రాఫర్స్ నూతన మండల అధ్యక్షుడిగా అంబరగొండ బుచ్చయ్య ఎన్నుకున్నట్లు భూపాలపల్లి ఫోటోగ్రాఫర్స్ జిల్లా అధ్యక్షుడు బండ రఘోత్తంరెడ్డి, ప్రధాన కార్యదర్శి కనకం శివ తెలిపారు. ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్స్ మండల నూతన కమిటీ అధ్యక్షుడిగా అంబరగొండ బుచ్చయ్య, ప్రధాన కార్యదర్శి ఆకునూరి సతీష్, కోశాధికారిగా బొంగోని నరేష్, ఉపాధ్యక్షుడిగా కొమ్రాజ్ కుమార్, గౌరవ అధ్యక్షులుగా అలే నాగేందర్, ముఖ్య సలహాదారులుగా బొంగోని తిరుపతి, నిమ్మల దేవేందర్, కార్యవర్గ సభ్యులుగా బొల్లికొండ వెంకటేష్, దాసరపు రవి, సందేల సురేందర్, కొయ్యడ సురేందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బండ రగోతం రెడ్డి, కనకుల శివ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి వెల్దండి రాకేష్, మాజీ అధ్యక్షులు దాసరపు సదానందం, నిమ్మల దేవేందర్, ఫోటోగ్రాఫర్స్ పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పేరు మార్పుపై మండల వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణుల నిరసన

గణపురం రూరల్, డిసెంబర్ 28 మేజర్ న్యూస్ సూర్య: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పును నిరసిస్తూ వెంకటేశ్వర్ల పల్లి గాంధీనగర్ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో ఆదివారం ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ ధర్నాలో మాజీ సర్పంచ్ ఆకుదారి లక్ష్మి,సారయ్య గ్రామ కమిటీ అధ్యక్షులు సాదం రవీందర్ ఉప సర్పంచ్ జనగాం లక్ష్మిసమ్మయ్య యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కీర్తి రాజు ఉపాధ్యక్షులు దోమల సంపత్ విశ్వకర్మ భూపాలపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకునూరి సతీష్ కాంగ్రెస్తదితరులు పాల్గొన్నారు నాయకులు ఆకునూరు రాజేందర్, ముత్యాల సురేష్, రత్నం రాజు, పొక్కురి





ప్రదీప్, దేవర వేణి శ్రీధర్, నక్క లక్ష్మయ్య, ఆకుదారి అరవింద్ లు పాల్గొన్నారు. గాంధీనగర్ లో నిరసనఉపాధి హామీ పథకం పేరు మార్పును నిరసిస్తూ గాంధీనగర్ జంక్షన్ లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈకార్యక్రమంలో గాంధీనగర్ గ్రామ కమిటీఅధ్యక్షులుపోతరాజు సురేష్, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు మాదం శరత్, గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి ముడతనపల్లి మురళి,గాంధీనగర్ సర్పంచ్ ఇంజపెల్లి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మాదం మమతసుధాకర్, వార్డుసభ్యులుఅటికేటిమల్లికార్జున్, కామారాపు ప్రవీణ్, మాదంభరత్,బొచ్చుఅభిషేక్,సంకసానిమల్లారెడ్డి,లక్కర్ సురేష్, మాదం పవన్,బెక్కం స్వామి,సేగ్గం రవి, బొచ్చు మొగిలి, బినవేనాసంతోష్, బాణాల ప్రభాస్, తదితరులు పాల్గొన్నారు.

# బుట్టాయిగూడెం సర్పంచుకు ఘన సన్మానం

కన్నాయిగూడెం, డిసెంబర్ 28(మేజర్ న్యూస్ సూర్య): ఆదివారం రోజున కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెం గ్రామం నూతనంగా గెలుపొందిన జాడి రాంబాబును చర్చ్ ఫాస్టర్ రాజు సన్మానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఫాస్టర్ రాజు మాట్లాడుతూ నూతనంగా సర్పంచ్ గా గెలుపొందిన జాడి రాంబాబు కి అభినందనలు తెలియజేసి వారికీ వారి కుటుంబా నికి బుట్టాయిగూడెం ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసి, అభివృద్ధి పనుల్లో ముందుండి,మీ గ్రామ.అభివృద్ధికి మా జీసస్ తోడుండి,మీకు మీ పార్టీకి నమ్ముకున్న కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకోనులో మా దేవుడు దీవెనలు ఎల్లప్పుడూ తోడుంటాయి అని చెప్పడం జరిగింది.అలాగే సర్పంచ్ జాడి రాంబాబు మాట్లాడుతూ నూతంగా చర్చ్ నిర్మించిన ఫాస్టర్ కు మంత్రివర్యులు సీతక్కతో మాట్లాడి మీ చర్చికి గల స్థలం అతి తొందరలోనే చూసి మీ మందిరం కట్టే బాధ్యత నాది అని సర్పంచ్ జాడి రాంబాబు అన్నాడు కార్యక్రమంలో బుట్టాయిగూడెం గ్రామ కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు(వార్డు మెంబెర్) సునార్కని శ్రీరాములు, ఉప సర్పంచ్ కె, సమత-సంతోష్, గ్రామ కాంగ్రేస్ నాయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.







# విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలి




## జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు

వర్ధన్నపేట డిసెంబర్ 28. మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు రుచికరమైన మధ్యాహ్న భోజనం అందించాలని వరంగల్ జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు అన్నారు. వర్ధన్న పేట మండలంలోని ఇల్లంద కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఆదివారం పీఎం పోషణ్ మధ్యాహ్న భోజన పథకం వంట కార్మికులకు జిల్లాస్థాయి వంటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన వంట కార్మికులకు నగదు బహుమతులు డీఈవో రంగయ్య నాయుడు చేతుల అందజేశారు. ప్రధాన స్థానం బహుమతి రూ.1500, దుగ్గొండి మండలం సాధించగా ద్వితీయ బహుమతి రూ.1000, వర్ధన్నపేట మండలం, తృతీయ బహుమతి రూ. 500 పర్వతగిరి మండలాలు గెలుచుకున్నాయి. ఈ సందర్భంగా వర్ధన్నపేట మండల విద్యాశాఖ అధికారి మామునూరు శ్రీధర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో డిఇఓ రంగయ్య నాయుడు మాట్లాడుతూ వంట కార్మికులలో ఉండే ప్రతిభను గుర్తించేందుకు కుకింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన మెనూ ప్రకారం ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులకు మంచి రుచికరమైన పౌష్టికాహారం కలిగిన భోజనం అందించాలని కోరారు. నిబంధనల మేరకు



పాఠశాల ప్రధానోపాధ్యాయులు వంట వండించాలని సూచించారు. గతంలో కంటే ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకం ధరలు పెంచి అందించడం జరుగుతుందని తెలిపారు. ఎలాంటి అవకతవకలకు చోటు లేకుండా మధ్యాహ్న భోజన పథకాన్ని నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ కరుణ శ్రీ, వివిధ మండలాల విద్యాశాఖ అధికారులు, వంట కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.



## గాంధీ పేరు తొలగించడం పై

# కాంగ్రెస్ ఆందోళన

చిట్యాల, డిసెంబర్ 28 మేజర్ న్యూస్: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించడాన్ని నిరసిస్తూ ఆదివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ధర్నా ఆందోళన చేపట్టింది. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, జిల్లా నాయకులు మొకిరాల మధు వంశీకృష్ణ, దొడ్డి కిష్టయ్య, దబ్బెట రమేష్ లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో నుండి వస్తు న్న ఆదరణ చూసి ఓర్వలేక కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ ఏకపక్షంగా తొలగించడం అన్యాయమని అన్నారు. మహాత్మా గాంధీ పేరు మార్చి నుండి ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ ఉనికి లేకుండా చెయ్యాలనే ఆలోచన ను ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో బీజేపీ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మండల నాయకులు చిలుకల రాయకోమురు, గడ్డం కొమురయ్య, గజ్జి రవి, బుర్ర శ్రీనివాస్. కాసం రాజిరెడ్డి, సర్పంచ్ లు సిరిపిల్లి జంపయ్య, నక్క భాస్కర్, రాజేశ్వర్ రావు, మటికే సుజాత రవీందర్, మాజీ ఎంపీటీసీ దబ్బెట అనిల్, కట్కూరి పద్మ నరేందర్, గుర్రపు సునీత తిరుపతి, మాజీ సర్పంచ్ కొక్కుల సదానందం, గజ్జి రవి, గుండెపురెడ్డి రవీందర్ రెడ్డి, బుర్ర లక్ష్మణ్ గౌడ్, అరెపెల్లి నరసింహ రాములు, ఉయ్యాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే సామాజిక న్యాయం

**మాజీ పీఏసీఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య**

**కాంగ్రెస్ 141 వ ఆవిర్భావ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఛైర్మన్**



మల్హార్, డిసెంబర్ 28 మేజర్ న్యూస్ సూర్య : కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం, సమానత్వం వెనుకబడిన వర్గాలు ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీ సాధికారతకు కట్టుబడి ఉందని తాడిచెర్ల మాజీ ఫాక్స్ చైర్మన్ ఇప్ప మొండయ్య తెలిపారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ 141 వ వ్యవస్థాపక ఆ విర్భావ దినోత్సవం సందర్భంగా మహత్మ గాంధీ, మహనీయుల చిత్ర పటాలకు పూలమాలలతో నివాళులు అర్పించారు. మాట్లాడా రు. భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ 1885 డిసెంబర్ 28న స్థాపించబడిందని దేశ స్వాతంత్ర్య పోరాటానికి నాయకత్వం వహించిన చారిత్రక పార్టీ అని కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతాలు ప్రజాస్వామ్యం, సమానత్వం, సామాజిక న్యాయమని అన్నారు. పేద ప్రజలకు ఉపయోగపడేలా కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధిహామీ పథకాన్ని తీసుకొస్తే మోదీ ప్రభుత్వం ఆ కార్యక్రమాన్ని నీరుగార్చే కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు 141 వ ఆవిర్భావ శుభాకాంక్షలు తెలియజేశారు.

# మృతుల కుటుంబాలకి కాంగ్రెస్ నాయకుల ఆర్థిక సహాయం



కన్నాయిగూడెం, డిసెంబర్ 28(మేజర్ న్యూస్ సూర్య): మంత్రి వర్యులు సీతక్క ఆదేశాల మేరకు డీసీసీ అధ్యక్షులు పైడాకుల అశోక్ మరియు యువనేత కుంజా సూర్య సూచనలతో ఇటీవల అనారోగ్యంతో మరణించిన బుట్టాయిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో చనిపోయిన మృతుల కుటుంబాన్ని పారమర్శించి వారి కుటుంబాలకు క్వింటా బియ్యాన్నిబుట్టాయి గూడెం సర్పంచ్ జాడి రాంబాబు మరియు కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు తాటి రాజబాబు ఆర్థిక సహాయం కింద మృతుల కుటుంబంకు అందించారు.ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో కోత్తురు గ్రామానికి చెందిన కుమ్మరి మల్లక్క (80) ఇటీవల అనారోగ్యంతో మరణించంగా ఆదివారం రోజున పెద్ద కర్మ ఉండగా వారి కుటుంబానికి 50కేజీల బియ్యం అందజేశారు.అదేవిధంగా పాత బుట్టాయిగూడెం మారగోని భారతమ్మ(75) గారు గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మరణించిగా వెంటనే తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు వారి కుటుంబాన్ని పరామర్శించి భారతమ్మ పెద్దకర్మ సోమవారం ఉండగా ఆదివారం రోజున వారి కుటుంబానికి 50 కేజీల బియ్యం ఇచ్చి వారికీ వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలుగా అండగా ఉంటుంది అని తెలియజేసారు ఈ కార్యక్రమంలో బుట్టాయిగూడెం గ్రామ కమిటీ



అధ్యక్షులు సునార్కని శ్రీరాములు (వార్డు మెంబెర్ ),ఉప సర్పంచ్ సమత -సంతోష్,అలాగే బుట్టాయిగూడెం గ్రామ వార్డు మెంబర్స్, గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టేకుమట్లలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పేరు మార్చడం సరైనది కాదు**

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్**

టేకుమట్ల డిసెంబర్ 28 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ 141 ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం టేకుమట్ల మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పేరు మార్చడం సరైనది కాదని, మహాత్మా గాంధీ చిత్రపటాలతో నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీ కాంగ్రెస్





పార్టీ అని, కాంగ్రెస్ పార్టీకి ఘనమైన చరిత్ర ఉందని ఆయన అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం శాంతియుత మార్గంలో పోరాటం చేసి దేశానికి స్వతంత్రం తెచ్చిన జాతిపిత మహాత్మా గాంధీ పేరును ఉపాధి హామీ పథకం కు కొన్ని సంవత్సరాలుగా కొనసాగిస్తున్నారని, చరిత్ర గలిగిన వ్యక్తుల పేర్లను మార్చడం విడ్డూరంగా ఉందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరు రద్దు బిల్లును వెనక్కి తీసుకోవాలని, లేనియెడల ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి,వైనాల రవీందర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కత్తి సంపత్ గౌడ్, తోట గట్టయ్య, కాంగ్రెస్ పార్టీ మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్, వెల్లంపల్లి సర్పంచ్ కూర వెంకట రాజిరెడ్డి, కుందనపల్లి సర్పంచ్ పొన్నం సాంబయ్య, ఆరేపల్లి సర్పంచ్ కుర్రె మల్లయ్య యాదవ్, పెద్దంపల్లి సర్పంచ్ వ్యాసన వేణ శ్రీలేఖ సతీష్ రావు,పంగిడిపల్లి సర్పంచ్ గంధం సారయ్య, వెలిశాల సర్పంచ్ బొడ్డు తిరుపతి, రామకృష్ణాపూర్ (వి )సర్పంచ్ నాంపల్లి వీరేశం,అంకుషాపూర్ సర్పంచ్ కారు పాకల సునీత సాగర్, బూర్నపల్లి సర్పంచ్ నేరెళ్ల రామకృష్ణ గౌడ్, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షులు తోడేటి కుమారి యాదవ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొలుగూరి అనిల్, మాజీ ఎంపీటీసీ సంఘీ రవి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వంగ నరేష్, బొల్లెపల్లి శ్రీనివాస్, బండ సాంబశివరాజు, దాసరి కుమారస్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా బుకింగ్ యాప్‌పై డీలర్లకు అవగాహన

## - యూరియాతో పాటు లింకు పెట్టి ఇతర మందులు అమ్మితే కఠిన చర్యలు తప్పవు
## - డీలర్లు రైతుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలి
## - ఏడిఏ విజయచంద్ర



దంతాలపల్లి, డిసెంబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య):దంతాలపల్లి మండలం బీరిశెట్టిగూడెం గ్రామంలోని లక్ష్మీ గార్డెన్లో ఆదివారం మరిపెడ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు విజయచంద్ర ఆధ్వర్యంలో డివిజన్ స్థాయి ఫెర్టిలైజర్స్ డీలర్లకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు యూరియా, ఎరువులు పారదర్శకంగా అందించాలనే లక్ష్యంతో ఫర్టిలైజర్స్ యూరియా ఆన్లైన్ బుకింగ్ యాప్ను ప్రభుత్వం ప్రారంభించిందని,డిసెంబర్ 30 నుండి యూరియా అమ్మకాలు పూర్తిగా ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా జరుగుతాయని,డీలర్లు అందరు ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ పై పూర్తి అవగాహనతో రైతులకు యూరియా సరఫరా చేయాలని సూచించారు. ఈ యాప్ ద్వారా రైతులు తమకు అవసరమైన ఏరియాను ముందుగానే చేసుకొని నేరుగా ఫర్టిలైజర్ డీలర్ వద్ద తీసుకోవడానికి వస్తారని, ఇకపై ఎరువుల కోసం రైతులు క్యూలో నిలబడాల్సిన అవసరం ఉండదని,ఎరువులు అక్రమ నిల్వలు దళారుల బెడద తగ్గుతుందని అన్నారు.యూరియాతో పాటు ఇతర మందులకు లింకు పెట్టీ అమ్మినట్లయితే చర్యలు తప్పవని హెచ్చరించారు.డీలర్లు రైతుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని,యూరియా విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా డీలర్లు జాగ్రత్త వహించాలని అన్నారు.కార్యక్రమంలో దంతాలపెల్లి, తొర్రూరు,పెద్దవంగర,మరిపెడ, చిన్నగూడూరు, నరసింహులపేట,కురవి,డోర్నకల్, సిరోల్ మండలాల మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణాధికారులు,వాలంటీర్లు,డివిజన్ లోని అన్ని మండలాల ఎరువుల డీలర్లు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

## - దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ
## - తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీ

నడి కూడ డిసెంబర్ 28 మేజర్ న్యూస్ సూర్య : నడికుడ మండలంలోని వివిధ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు జెండాను ఆవిష్కరించి దేశానికి కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలను కొనియాడారు. నడి కూడ మండల కేంద్రంలో జరిగిన నడికూడ లో గ్రామ కమిటీ అధ్యక్షులు తాళ్ల నవీన్ గారి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించిన నడికూడా సర్పంచ్ కుడ్ల మాలహల్ రావు సీనియర్ నాయకులు మార్క విజయ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈర్ల చిన్న నడికూడా సర్పంచ్ కుడ్ల మాలహల్ రావు మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యంత పురాతన పార్టీ కాంగ్రెస్ అని, అనేక మంది మహనీయుల సంకల్పంతో ఏర్పడిన పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో, దేశ నిర్మాణంలో పార్టీ పాత్ర ఎనలేనిదని అన్నారు. జాతీయ ఉపాధి హామీ చట్టం పథకం నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించాలి అని కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతున్నారు.అధికారం ఉంది కదా అని కేంద్ర ప్రభుత్వం దుర్మార్గమైన నిర్ణయం తీసుకుంది. ప్రతి భారతీయుని గౌరవం దెబ్బ తీసేలా తీసుకున్న నిర్ణయాన్ని కేంద్రం వెంటనే వెనక్కి తీసుకోవాలి. అట్టడుగు పేద ప్రజలు కరువు కాటకాల్లో ఉన్నపుడు కాంగ్రెస్ తీసుకున్న గొప్ప పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు బీజేపీ ప్రభుత్వం కంకణం కట్టుకుం ది.ప్రజావ్యతిరేక విధానాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి కేంద్రం కుట్రలకు పాల్పడుతుంది.ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు తాళ్ల నవీన్ గ్రామ ప్రధాన కార్యదర్శి జీల శ్రీనివాస్ మండల ప్రధాన కార్యదర్శి దుప్పటి సదానందం ఇందిరమ్మ కమిటీ సభ్యులు రావుల సురేష్ వాడ మెంబర్స్ దుప్పటి ఐలయ్య తాళ్లపెల్లి స్రవంతి దుప్పటి మల్లేష్ తాళ్ల మనీషా తాళ్ల జ్యోతి కాంగ్రెస్ నాయకులు వాంకే రాజయ్య వనపర్తి నవీన్ తాళ్లపెల్లి యుగేందర్ సర్పంచులు ,ప్రజా ప్రతినిధులు,ముఖ్య నాయకులు , యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి చేయూత

## - 25 కిలోల బియ్యం అందజేత



కేసముద్రం,డిసెంబర్ 28, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం స్టేషన్ కు చెందిన పి.ఉపేందర్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా విషయం తెలుసుకున్న పిల్లి ప్రభాకర్, పిల్లి శ్రీనివాస్, పిల్లి రమేష్,పిల్లి సత్యనారాయణ లు ఆదివారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాడ సంతాపం సానుభూతిని వ్యక్తం చేయడంతో పాటు తమ తల్లిదండ్రులు, సీనియర్ కుల పెద్దమనిషి పిల్లి సుశీలమ్మ దూడయ్య జ్ఞాపకార్థం మృతుని కుటుంబానికి 25 కిలోల బియ్యం వితరణ చేసి దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కుల పెద్ద మనుషులు సందిరి రాజయ్య, ఇండ్ల వెంకన్న, ఎర్రబోయిన రామచంద్రయ్య, పిల్లి వెంకన్న తో పాటు మృతుని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# జన హృదయ విజేతకు ఆత్మీయ సన్మానం

## - నూతన సర్పంచ్ బర్ల గణేష్‌కు మిత్రబృందం గౌరవం
## - జ్ఞాపికగా ఫోటో ఫ్రేమ్ అందజేత



లింగాలఘణపురం డిసెంబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య) : స్థానిక గ్రామ పంచాయతీ ఎన్నికలలో సర్పంచ్‌గా ఘన విజయం సాధించిన బర్ల గణేష్ కు వారి మిత్రబృందం ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. చిటూర్ లో జరిగిన ఈ కార్యక్రమంలో స్నేహితులు కలిసి సర్పంచ్ కు జ్ఞాపికగా ఫోటో ఫ్రేమ్ ఇచ్చి సత్కరించి,అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా మిత్రులు మాట్లాడుతూ : చిన్నప్పటి నుంచి అందరితో కలుపుగోలుతనంగా ఉంటూ, సేవా దృక్పథం కలిగిన బర్ల గణేష్ సర్పంచ్‌గా ఎన్నికవ్వడం తమకు ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. గ్రామాభివృద్ధిలో ఆయన చురుకైన పాత్ర పోషిస్తారని, ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.సర్పంచ్ బర్ల గణేష్ మాట్లాడుతూ : తన విజయంలో భాగస్వాములైన గ్రామస్తులకు మరియు వెన్నుతట్టి ప్రోత్సహించిన స్నేహితులకు కృతజ్ఞతలు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా అందరినీ కలుపుకుని గ్రామ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ గౌరవం తన బాధ్యతను మరింత పెంచిందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మిత్రులు చిలుపురం ప్రవీణ్, పసుల సురేష్, ఐలా సురేష్,ఈదూలకంటి మహేందర్,పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం



బచ్చన్నపేట డిసెంబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య ) బచ్చన్నపేట గ్రామం ఆర్ ఎం బి గెస్ట్ హౌస్ లో శ్రీ సరోజినీ కంటి హాస్పిటల్ వారు బచ్చన్నపేట సర్పంచ్ అల్వాలా నర్సింగ రావు ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు చేసి మందులు ఇవ్వడం జరిగింది సర్పంచ్ నర్సింగ రావు మాట్లాడుతూ జనగామ శ్రీ సరోజినీ హాస్పిటల్ యాజమాన్యం కంటి పరీక్షలు చేసి మందులు ఉచితంగా ఇవ్వడం పేషంట్లకు కంటి చూపుకు సంబంధించిన జాగ్రత్తలు చెప్పడం మరియు ఈ క్యాంప్ ద్వారా 500 కు పైగా చూపించుకున్నారని తెలుపుతూ ఇలాంటూ హాస్పిటల్ వారు ముందుకొచ్చి పేదవారికి వైద్య అందించాలని వారు కోరారు వారికీ కావలసిన సహాయ సహకారాలు అందిస్తాము అని ఈ క్యాప్ పెట్టిన సరోజినీ హాస్పిటల్ వారికీ ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు ఈ కార్యక్రమం లో రెండొ వార్డు సభ్యుడు కర్రె ప్రశాంత్, తొమ్మిదోవా వార్డ్ నెంబర్ దేవర కొండా మల్లేషం,ఆల్వాల స్వామి, శ్రీనివాస్, కర్రె రవికుమార్, జార్జ్, మరియు హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# బొజ్జా నాయక్ తండాలో లంబాడా కులసంఘం నూతన కమిటీ వేర్పాటు

## - నూతన కమిటీ అధ్యక్షులుగా బానోతు సునీల్-జరుపులరాజు-ఏకగ్రీవ ఎన్నిక..



వెంకటాపూర్(రామప్ప) డిసెంబర్28 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలోని బొజ్జనాయక్ తండాలో ఆదివారం లంబాడా కుల సంఘం కమిటీ ఎన్నికలు శాంతియుతంగా నిర్వహించారు. గౌరవ అధ్యక్షులు బానోత్ పర్తి నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ఎన్నికల్లో కమిటీ అధ్యక్షులుగా బానోత్ సునీల్, జరుప్ల రాజు ఏకగ్రీవంగాఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా బానోత్ యోగి, కార్యదర్శిగా అజ్మీర రమేష్, కమిటీ సలహాదారులుగా బానోత్ రవి, జరుప్ల రమేష్ లు ఎన్నికై బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నాయకులుమాట్లాడుతూ.. లంబాడా కుల సంఘాన్ని మరింత బలోపేతం చేసి, సమాజ అభివృద్ధి, ఐక్యత, విద్యా–ఉద్యోగ అవకాశాల సాధనకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. తండా అభివ ృద్ధితో పాటు యువత సంక్షేమం, సామాజిక న్యాయం కోసం కలిసి పనిచేస్తామని హామీ ఇచ్చారు. కమిటీ ఎన్నిక విజయవంతంగా జరగడంపై కులపెద్దలు, మహిళలు,సంఘ సభ్యులు నూతన నాయకులకు శుభా కాంక్షలు తెలియ జేశారు. ఈకార్య క్రమంలో కమిటీ సభ్యులు జగన్ నాయక్, కపిల్, రాజేందర్,లలెందర్, రవి,గోపాల కృష్ణ, జవహర్ నాయక్, రాహుల్, రఘుజీవన్, కరణ్ సింగ్, భజ్జా నాయక్,నరాణ్ సింగ్, నాగరాజు, కళ్యాణ్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



# బహుజనరాజ్య స్థాపనే ధ్యేయం

## - టీఆర్పీ మండల అధ్యక్షునిగా శాడా నరేష్ నియామకం

లింగాలఘణపురం డిసెంబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య) : తెలంగాణ రాజ్యాధికార పార్టీ, లింగాలఘణపురం మండలం కుందారం గ్రామానికి చెందిన శాడ నరేష్ ను తెలంగాణ రాజ్యాధికార పార్టీ లింగాలఘణపురం మండల పార్టీ అధ్యక్షులుగా నియమిస్తూ తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆదేశాల మేరకు జనగామ జిల్లా అధ్యక్షురాలు చెరుకూరి మౌనిక యాదవ్ ఉత్తర్వులు జారీ చేశారు, హైదరాబాద్ లో నియామక పత్రాన్ని అందజేశారు, మండల ప్రధాన కార్యదర్శి ఆకుల నరసింహులు గౌడ్ ను నియమించడం జరిగింది అనంతరం,శాడ నరేష్ మాట్లాడుతూ (ఎస్సీ,ఎస్టీ,బీసీ) మైనార్టీ, హక్కుల, రిజర్వేషన్ల ,అభివృద్ధి , రాజ్యాధికారం,కోసం నిరంతరం పోరాటం చేస్తానని తెలియజేశారు,ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా కార్యదర్శి చిర్ర వీరస్వామి పాల్గొన్నారు.



# ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం



బచ్చన్నపేట డిసెంబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య) నియోజక వర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి జనగామ జిల్లా అధ్యక్షులు లకావత్ ధనవంతి ఆదేశాల మేరకు బచ్చన్నపేట మండల కేంద్రం లో మండల ఇంచార్జి బండకింది హరిబాబు గౌడ్, మాజీ ఎంపీటీసీ సీనియర్ నాయకులు మహమ్మద్ మసూద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావించి 140 సంవత్సరాలు పూర్తి చేసుకుందని అన్నారు భారత స్వాతంత్ర్య ఉద్యమానికి ప్రాణం పోసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ.పేదల గొంతుకగా, రైతుల ఆశగా, కార్మికుల హక్కుల రక్షకుడిగా నిలిచిన పార్టీ కాంగ్రెస్ పార్టీ, పంచవర్ష ప్రణాళికలు అమలు పరిచి నీటి నిల్వలకు ఎన్నో డ్యామ్ లు కట్టి పేదల కోసం మహాత్మ గాంధీ ఉపాధి హామీ లాంటి ఎన్నో పథకాలను ప్రవేశ పెట్టిందాన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు ఇజ్జగిరి రాములు, జెరిపోతుల రాజు,నల్ల సిద్దినర్సమ్మ మల్లయ్య, సిద్దుల గుట్ట ఛైర్మెన్ మల్లారెడ్డి, డైరక్టర్లు, మండల మహిళా అధ్యక్షులు అంరోజ్ భాగ్య లక్ష్మి,వార్డు సభ్యులు మాజీ మార్కెట్ ఛైర్మెన్ రవీందర్ రెడ్డీ, ఈదులకంటి ప్రతాప్ రెడ్డీ, గుర్రం బాలరాజు, రమేష్,మల్లేశం ఆగయ్య, యూసుఫ్,యాదిరెడ్డి బుచ్చిరాజు, శ్రీనివాస్, ఉస్మాన్ గ్రామ శాఖ అధ్యక్షులు మరియూ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం



ఆత్మకూరు డిసెంబర్ 28, మేజర్ న్యూస్ (సూర్య): ఆదివారం ఆత్మకూరు మండలంలోని నాగయ్య పల్లి గ్రామానికి చెందిన మాదాసి సాంబయ్య (65) అనారోగ్య కారణంగా శనివారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ప్రముఖ న్యాయవాది,అసైన్డ్ భూమి సమితి (ఎబీస్) వ్యవస్థాపక అధ్యక్షులు కలకోటి మహేందర్ ,ప్రజా సంఘాల జెఏసి జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ ఆధ్వర్యంలో ఆదివారం మృతుడి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళు లు అర్పించి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.అనంతరం మృతుడి కుటుంబ సభ్యులకు 4000 రూపాయల ఆర్థిక సాయం అందించారు, ఈ సందర్భంగా కలకోటి మహేందర్ మాట్లాడుతూ భాధిత కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది, పౌర హక్కుల సంఘం జిల్లా కార్యదర్శి బచ్చలకూర సారంగపాణి,డిబీఎఫ్ జిల్లా కార్యదర్శి చుంచు నరేష్,ప్రజా సంఘాల జెఏసి జిల్లా చైర్మన్ మాదాసి సురేష్, నాయకులు మాదాసి దేవరాజు,బోడోళ్ళ సాంబయ్య,నల్లాల సాంబయ్య, అమ్మగార్ల సాంబయ్య,ఎర్ర సూరయ్య,మాదాసి సాంబయ్య, మాదాసి ప్రధీప్, మాదాసి సారంగం,మైకు స్వామి తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి 50 కేజీల బియ్యం వితరణ

## – సర్పంచ్ కంది శ్వేత, క్రిష్ణ చైతన్య రెడ్డి



ఇటీవల చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన రోడ్డ అయిలయ్యఅనారోగ్య కారణంతో మ ృతి చెందగా స్థానిక పార్టీ నాయకత్వం ద్వారా విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ కంది శ్వేత క్రిష్ణ చైతన్య రెడ్డి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక నాయకులతో కలిసి మృతురాలి కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యాన్ని సహాయంగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ఎన్నికల ఇంచార్జీ జున్నుతుల మహేందర్ రెడ్డి,2,10 వ వార్డు సభ్యులు ఉప్పుల రాధిక, రాజు,మూడు రమేష్, సాంబయ్య, ఉప్పునూతుల రాజు,రోడ కుమారస్వామి, ముక్తీశ్వర్,యాకయ్య,రాఖీ, రాజాలు,అశోక్, వంశీ పాల్గొన్నారు.

# దేశానికే దిక్సూచి కాంగ్రెస్..

- ఉపాధి హామీని నిర్వీర్యం చేస్తున్న కేంద్రం.
- ఉపాధి హామీ పథకంలో గాంధీ పేరు తొలగింపుపై జాతీయ రహదారి పై నిరసన



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,డిసెంబర్ 28. దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంతో పాటు,సామాజిక మార్పులకు,అభివృద్ధికి బాటలు వేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని సొసైటీ మాజీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి అన్నారు. ఆదివారం బయ్యారం మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ సెంటర్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో మధుకర్ రెడ్డి జెండా ఆవిష్కరించారు. అనంతరం మహాత్మా గాంధీ పేరును తొలగించి,ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేలా బీజేపీ కుట్రలు చేస్తోందని జాతీయ రహదారి పై నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మధుకర్ రెడ్డి మాట్లాడుతూ 1885 డిసెంబర్ 28న ముంబైలో కేవలం 26 మందితో ప్రారంభమైన కాంగ్రెస్ ప్రస్థానం,రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఎదిరించి స్వాతంత్ర్యం సాధించే స్థాయికి ఎదిగిందని. దేశంలో అసమానతలను తొలగించి, హిందూ-ముస్లింల మధ్య సోదరభావాన్ని పెంపొందించింది. ఆహార ధాన్యాల కొరత ఉన్న రోజుల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి, దేశాన్ని స్వయం సమృద్ధిగా మార్చింది. భూమి లేని నిరుపేదలకు లక్షలాది ఎకరాల భూములను పంచిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని గుర్తుచేశారు. విద్య, సాంకేతిక రంగాల్లో దేశాన్ని అగ్రగామిగా నిలపడంలో ఐఐటీలు నవోదయ, సెంట్రల్ స్కూల్స్ ఏర్పాటు కాంగ్రెస్ దూరదృష్టికి నిదర్శనమని అన్నారు. బ్యాంకుల జాతీయీకరణ ద్వారా ఆర్థిక ఫలాలను సామాన్యులకు అందించామన్నారు. తెలంగాణ ఆకాంక్షను నెరవేర్చి, రాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత కూడా కాంగ్రెస్‌కే దక్కుతుందన్నారు. పేదలకు కూలీ గిట్టుబాటు కాక ఇబ్బంది పడుతున్న సమయంలో, ఎలాంటి అల్లర్లు లేకుండా 'మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని' తెచ్చింది కాంగ్రెస్సేనని మధుకర్ రెడ్డి అన్నారు. అయితే, నేటి కేంద్ర ప్రభుత్వం ఈ పథకానికి తూట్లు పొడుస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహాత్మా గాంధీ పేరును తొలగించి, పథకాన్ని నిర్వీర్యం చేసేలా కుట్రలు చేస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యాచరణతో ముందుకెళతాం అన్నారు. పార్టీ చేసిన త్యాగాలు, పేదలకు అందించిన పథకాలను వివరిస్తాం అన్నారు. పేదలకు మేలు చేసేది కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తిరుమల ప్రభాకర్ రెడ్డి,సూరం సుధాకర్ రెడ్డి,తమ్మిశెట్టి వెంకటపతి,వీరబోయిన సంపత్,చెరుకుపల్లి నర్సయ్య, నాగరాజు, సుమన్,పగడాల శ్రీను,పార్వతి,ఉపేందర్, తిరుమల సంజీవ రెడ్డి,సల్లగుండ్ల వెంకటనారాయణ, నిర్మల రెడ్డి,కొత్త వినయ్ బాబు,తదితరులు పాల్గొన్నారు.



# కలసికట్టుగా కోతుల బెడదను నివారిద్దాం

- సర్పంచ్, గ్రామస్తుల,యూత్ సభ్యుల ఆర్థిక సాయంతో బోన్ల తయారీ
- కోతులను పట్టే హామీని నెరవేర్చుటకు సర్పంచ్ ముందడుగు
- కుమ్మరికుంట్ల గ్రామ సర్పంచ్ కారుపోతుల సాయిదుర్గ -అనిల్





దంతాలపల్లి,డిసెంబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య): కలసికట్టుగా కోతుల బెడదను నివారిద్దామని కుమ్మరికుంట్ల గ్రామ సర్పంచ్ కారుపోతుల సాయిదుర్గ - అనిల్ అన్నారు. ఎన్నికల సందర్భంగా గ్రామంలోని కోతులను పట్టిస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం సర్పంచ్,గ్రామస్తుల,న్యూ భారత్ యూత్ సభ్యుల సహకారంతో ఏర్పాటు చేసిన బోన్లతో గ్రామస్తుల సాయంతో ఆదివారం కోతులను పట్టే కార్యక్రమాన్ని చేపట్టారు. ఇచ్చిన మాట ప్రకారం కోతులను పట్టే కార్యక్రమాన్ని చేపట్టినందుకు గ్రామస్తులు అభినందిస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ సాయిదుర్గ- అనిల్ మాట్లాడుతూ గ్రామంలో కోతులు లేకుండా సాధ్యమైనంత తొందరలో గ్రామస్తుల సహకారంతో పట్టి సుమారు 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న అడవిలో విడిచిపెడతామని అన్నారు. యూత్ అధ్యక్షుడు సత్యనారాయణ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా రైతులు,గ్రామ ప్రజలు,చిన్న పిల్లలు కోతుల బెడదతో ఇబ్బందులు పడుతున్నారు. కోతుల నివారణకు కార్యాచరణ చేపట్టడం చాలా సంతోషకరమని అన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ దైద ఉప్పలయ్య, వార్డు సభ్యులు రాచకొండ మధు, కొంపల్లి ఉపేంద్ర-యాకయ్య, కారుపోతుల జంపయ్య, న్యూ భారత్ యూత్ అధ్యక్షులు మిట్టకోల సత్యనారాయణ,రాచకొండ రామ్మూర్తి,గుడికందుల యాకయ్య,గంధసిరి లక్ష్మయ్య,మద్దిరాల వీరస్వామి, గంధసిరి రాములు, కారుపోతుల సోమయ్య, తాటిమల్ల అనంతరాములు, పోలోజు కృష్ణ,యాకూబ్ అలీ, వల్లపు రాజు,యాకయ్య,కారుపోతుల శ్రీనివాస్,కొలనుపాక వీరస్వామి,కోట నరేష్, భద్రయ్య,బుర్ర చంద్రు,అనిల్, యాకాబ్రం,మంగమ్మ, చిల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి మండల వ్యాప్తంగా యూరియా బుకింగ్ యాప్ ప్రారంభం



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,డిసెంబర్ 28.నేటి నుంచి జిల్లా వ్యాప్తంగా యూరియా బుకింగ్ యాప్ ప్రారంభించనున్నట్లు మండల వ్యవసాయ అధికారి కే.రాజు తెలిపారు. బయ్యారం రైతు వేదికలో ఏడిఏ శ్రీనివాసరావు అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ యాప్ ద్వారా రైతులు స్వయంగా లేదా రైతు బదులుగా ఎవరైనా యూరియాను బుక్ చేసుకునే సదుపాయం కల్పించబడింది. యూరియా బుకింగ్ సమయంలో పట్టా పాస్ బుక్ లింక్ అయిన మొబైల్ నెంబర్ కు ఓటీపీ వస్తుంది. ఆ ఓటీపీ ఆధారంగా యూరియా బుకింగ్ ప్రక్రియ పూర్తి చేయబడుతుంది. దీనివల్ల అవకతవకలకు తావుండదు. రైతులు తమకు అందుబాటులో ఉన్న సమీప అధీకృత ఎరువుల డీలర్స్ ఎంపిక చేసుకుని యూరియా బుక్ చేసుకునే సౌకర్యం ఈ యాప్ లో ఉంది. బుక్ చేసుకున్న యూరియాను 24 గంటల లోపు తీసుకుని వెళ్లాలి, ఏదైనా కారణంతో తీసుకోకపోతే మళ్ళీ బుక్ చేసుకొని తీసుకోవచ్చు. భూమి విస్తీర్ణం ఆధారంగా రైతులకు యూరియా జారీ చేయబడుతుంది. ఈ యాప్ ద్వారా పట్టా పాస్ బుక్ కలిగిన రైతులు,ఆర్ఓఎఫ్ఆర్ పాస్ బుక్ కలిగిన రైతులు, పట్టా పాస్ బుక్ లేని రైతులు (సంబంధిత ఏఈఓ ను సంప్రదించడం ద్వారా), మరియు కౌలు రైతులు యూరియాను బుక్ చేసుకునే అవకాశం కల్పించబడింది. భూమి విస్తీర్ణాన్ని అనుసరించి ప్రతి 15 రోజుల వ్యవధిలో విడతల వారీగా యూరియా బుకింగ్ చేసుకునే విధానం అమలులో ఉంటుంది. దీని వలన యూరియా సరఫరాలో అంతరాయం లేకుండా ఉండటంతో పాటు, అక్రమ నిల్వలు మరియు దుర్వినియోగానికి అడ్డుకట్ట వేయబడుతుంది. మండలంలో రైతులు సహకరించి ఈ యూరియా బుకింగ్ యాప్ ను సద్వినియోగం చేసుకోవాలని ఏడిఏ. శ్రీనివాసరావు తెలిపారు. ఈ యాప్ పై గురిమెల్ల, గౌరారం,ఉప్పలపాడు,బాలాజీ పేట, బాల్యతండ, వెంకట్రాంపురం, జగ్గుతండా,బయ్యారం రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు, సొసైటీ సెక్రటరీ,సిబ్బంది పాల్గొన్నారు.

# పోచమ్మ గుడి పునర్నిర్మాణం



జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి డిసెంబర్ 28 మేజర్ న్యూస్): జనగామ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోజనగామ కుమ్మరి సంఘం రాష్ట్రప్రధాన కార్యదర్శి ఏనుగుతల యాదగిరి మరియు జనగామ జిల్లా అధ్యక్షులు వంగపల్లి కుమార్ అధ్వర్యంలో కొండాపూర్ గ్రామం మండలం దూల్మిట్ట వారు గ్రామంలో పోచమ్మ గుడి విషయం డబ్బులు లేక గుడి నిర్మాణం ఆగడం జరిగింది దాని ద్వారా డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి విషయం తెలపడం జరిగింది ఎమ్మెల్యే స్పందించి గుడి పూర్తి చేస్తానని మాట ఇచ్చారు సమావేశంలో కొండాపూర్ గ్రామ అధ్యక్షుడు రాజు మహిళా సంఘం అధ్యక్షురాలు లక్ష్మి.గర్నె పల్లి కనకయ్య చిన్న కనకయ్య జనగామ పట్టణాధ్యక్షుడు ఏనుగుతల సోమేశ్వర్ పాల్గొన్నారు.

# గుడాల ఫ్యామిలీ ఫౌండేషన్ ద్వారా నిత్యావసర సరుకుల పంపిణీ

## - ఫౌండేషన్ చైర్మన్ గుడాల శ్రీనివాస్ కో-చైర్మన్ వేణు శ్రీధర్

జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి డిసెంబర్ 28 మేజర్ న్యూస్): గుడాల భూమయ్య గారి జ్ఞాపకార్థం గుడాల ఫ్యామిలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, వారి కుటుంబ సభ్యుల సహకారంతో జనగామ జిల్లా కేంద్రంలోని గుండ్లగడ్డ కాలనీ లో నివాసముంటున్న నిరుపేద ఆమంచి రమా కుటుంబానికి నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఆమంచి రమాకు ఇద్దరు ఎదిగిన ఆడపిల్లలు ఉండగా, చిన్నప్పటి నుంచే ఆ పిల్లలు వినికిడి, మాటలు మరియు మేధస్సు సంబంధిత లోపాలతో బాధపడుతూ, సాధారణంగా మాట్లాడడం, వినడం, ఆలోచించడం చేయలేని స్థితిలో ఉన్నారు. కుటుంబ ఆర్థిక పరిస్థితి దయనీయంగా ఉండటంతో వారి జీవనం మరింత కష్టతరంగా మారింది. ఈ సేవా కార్యక్రమాన్ని కాసల సంతోష్ కుమార్ నిర్వహించగా, ఫౌండేషన్ చైర్మన్ గుడాల శ్రీనివాస్ మరియు కో-చైర్మన్ వేణు శ్రీధర్ కార్యక్రమ నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన చుంచు శ్రీకాంత్ గారికి వారు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఇలాంటి ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లల కుటుంబాలను ప్రభుత్వం, దాతలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి ఆదుకోవాలని ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.



# మొదటి హామీని నెరవేర్చుటకు సర్పంచ్ ముందడుగు

## - దాట్ల గ్రామ సర్పంచ్ కొమ్మినేని మంజుల - రవీందర్





దంతాలపల్లి,డిసెంబర్ 28 మేజర్ న్యూస్ (సూర్య):ఎన్నికల సందర్భంగా గ్రామంలోని కోతులను పట్టిస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం దాట్ల సర్పంచ్ కొమ్మినేని మంజుల - రవీందర్ ప్రత్యేకంగా తయారు చేసిన బోన్లతో గ్రామస్తుల సాయంతో ఆదివారం కోతులను పట్టే కార్యక్రమాన్ని చేపట్టారు. ఇచ్చిన మాట ప్రకారం కోతులను పట్టే కార్యక్రమాన్ని చేపట్టినందుకు గ్రామస్తులు అభినందిస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మంజుల - రవీందర్ మాట్లాడుతూ గ్రామంలో కోతులు లేకుండా సాధ్యమైనంత తొందరలో గ్రామస్తుల సహకారంతో పట్టి సుమారు 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న అడవిలో విడిచిపెడతామని అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా రైతులు,గ్రామ ప్రజలు,చిన్న పిల్లలు కోతుల బెడదతో ఇబ్బందులు పడుతున్నారు. కోతుల నివారణకు కార్యాచరణ చేపట్టామని అన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మిడతపల్లి మధుకర్,వార్డు సభ్యులు టేకు సమ్మక్క, నాయకులు కాంతారావు, నర్కుటి పెద్ద వెంకన్న, భాస్కర్, జంగీర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన సర్పంచ్ చైతన్య నాగరాజు



నెల్లికుదురు డిసెంబర్ 28 మేజర్ న్యూస్(సూర్య) పేదింటి ప్రతి ఆడబిడ్డకుకళ్యాణ లక్ష్మి పథకం చేయూతగా నిలుస్తుందనిసర్పంచ్ చైతన్య నాగరాజు అన్నారు. ఆదివారం మండలంలోని మునిగలవీడు గ్రామంలోకల్యాణలక్ష్మిపథకం పొందిన దేశబోయిన ఉప్పలమ్మ సోమల్లులబ్ధిదారులకుకాంగ్రెస్ పార్టీ నేతలతో కలిసిసర్పంచ్ చైతన్య నాగరాజు లక్ష116 రూపాయల చెక్కును అందజేశారు. ఈ పథకం ద్వారా ఆకుటుంబానికి ఎంతో ఆసరాగామారిందని అన్నారు. లబ్ధిదారులు ప్రభుత్వానికి, సర్పంచ్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ యువ నాయకులు రాజుయాదవ్,శ్రీరంగం శ్రీను, బైసరాజశేఖర్,బట్టు రాజశేఖర్,దుస్స లింగయ్య, కడబోయిన శ్రీను,బైసలక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# కిట్స్ వాకర్స్‌కు బెస్ట్ క్లబ్ అవార్డు



హసన్‌పర్తి,డిసెంబర్ 28, మేజర్ న్యూస్ (సూర్య). కిట్స్ వాకర్స్ అసోసియేషన్ క్లబ్ కు బెస్ట్ క్లబ్ అవార్డు లభించింది. ఆదివారం డిస్ట్రిక్ట్ 303 కాన్ఫరెన్స్ అండ్ అవార్డు ఫంక్షన్ లో జరిగిన కార్యక్రమం లో బెస్ట్ క్లబ్ అవార్డు గా కిట్స్ వాకర్స్ ను ఎంపిక చేయడం జరిగింది. బెస్ట్ ప్రెసిడెంట్ గా కిట్స్ వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నాగమళ్ళ సుదీర్ కి ఇవ్వడం జరిగింది. ఈ అవార్డ్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కూరాకుల భారతి చేతుల మీదుగా తీసుకొనడం జరిగింది. ఈ సందర్భంగా భారతి మాట్లాడుతూ.. కిట్స్ వాకర్స్ ను అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో డిస్ట్రిక్ట్ సెక్రటరీ రాంచందర్ డిస్ట్రిక్ట్ లీడర్లు, ఐబిఎం గ్లోబల్ హెడ్ శ్రీనివాస్ పెద్ది,కిట్స్ వాకర్స్ మాజీ ప్రెసిడెంట్ పుల్ల దుర్గారామ్, సభ్యులు మేకల ప్రకాష్ వివిధ క్లబ్స్ నుండి వచ్చిన సభ్యులు పాల్గొన్నారు.

# యాప్‌తో బుక్ చేసుకున్న రైతులకు ఎటువంటి ఆటంకాలు లేకుండా యూరియా అందివ్వాలి



నెల్లికుదురు డిసెంబర్ 28 మేజర్ న్యూస్(సూర్య) యూరియా బుకింగ్ యాప్ ద్వారాబుకింగ్ చేసుకున్న వారికిమాత్రమేఎరువుల అమ్మకాలు చేపట్టాలని మండలఇన్చార్జి వ్యవసాయ అధికారి భూక్యమహేందర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని రైతు వేదికలోనెల్లికుదురు ఇనుగుర్తి మండలాలకు సంయుక్తంగా మండల ఇంచార్జ్ వ్యవసాయ అధికారి భూక్యమహేందర్ మండల పరిధిలోని ఎరువుల డీలర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆదేశానుసారండిసెంబర్ 29 నుండిబుకింగ్ యాప్ ద్వారా బుక్ చేసుకున్న రైతులకు మాత్రమే యూరియా అందివ్వాలని,బుకింగ్ చేసుకున్న రైతులకుఎటువంటి లింకులు లేకుండా యూరియా సరఫరా చేయాలని అన్నారు. యువత వాలంటీర్లుగా ముందుకు వచ్చితోటి రైతులకుయూరియా బుకింగ్ చేసే విధంగా సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రెండు మండలాల వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రవీణ్,మణికంఠ,ఎరువుల దుకాణాల డీలర్లు రైతులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



తరిగొప్పుల డిసెంబర్ 28 మేజర్ న్యూస్ సూర్య మండలం లోనిన్అక్క రాజు పల్లి గ్రామంలో మృతుని కుటుంబానికి.... స్నేహం కోసం ఫౌండేషన్ చేయూత అందించారు. శనివారం బండ రాజు ఇంటి వద్ద కుటుంబ సభ్యులకు రూ. 10000, రూపాయలు ఆర్థిక సాయం అందించి పలువురికి ఆదర్శనంగా నిలుస్తున్నారు. ఫౌండేషన్ సభ్యులను అక్కరాజపల్లి గ్రామస్తులు అభినందించారు సభ్యులు అంకం రాజు, భూక్య శ్రీను, రాచకొండ రామకృష్ణ ఎర్రవెల్లి ప్రభాకర్, జాటోత్ రాజు ఎదునూరి సంపత్, పాల్గొన్నారు

# గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ జిటిఏ సమావేశాలు ప్రారంభం




జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి డిసెంబర్ 28 మేజర్ న్యూస్): గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ జిటిఏ సమావేశాలు హైదరాబాద్ లో విజయవంతం రెండు రోజుల సమావేశం లో , మొదటి రోజు త్రిదండి చిన్నజీయర్ స్వామి వారి చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన తో జిటిఏ సమావేశములు ప్రారంభం అయినాయి. ఈ సందర్భమున జిటిఏ జనగామ జిల్లా కమిటీ వేయడం జరిగింది. జనగామ జిల్లా జిటిఏ చాప్టర్ అధ్యక్షునిగా ఏర్. వైద్యం రాజగోపాల్ ఎన్నిక. ఈ రెండవ రోజు జరిగిన సమావేశ ములో జనగాం జిల్లా చాప్టర్‌ను , పెండ్యాల ప్రతాపరెడ్డి ప్రాధాన సలహా దారుగా, ఏర్ వైద్యం రాజగోపాల్ అధ్యక్షుడుగా ,డా.దూలం ప్రదీప్ ఉపాధ్యక్షుడు, లయన్ క్రిష్ణ జీవన్ బజాజ్, ప్రధాన కార్యదర్శిగా, కొక్కుల శ్రీనివాస్ కోశాధికారి గా, డా వైద్యం గౌతమ్ సంయుక్త కార్యదర్శి గా, జిటిఏ అధ్యక్షులు మల్లారెడ్డి అలుమల్ల ,వరంగల్ ఉమ్మడి జిల్లా జిటిఏ ఇంచార్జి, వాషింగ్టన్ డీసీ అధ్యక్షులు ముంద్రాతిరాము ప్రకటించారు. అక్షయ్ కన్వెన్షన్ లో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు ఎన్నారైలు సుమారు 43 దేశముల ప్రతినిధుల సమక్షంలో,హైదరాబాద్ లో జరిగిన మొదటి మెగా గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ సమ్మేళనంలో జనగాం చాప్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ గ్లోబల్ సమావేశములో ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఉర్రూతలు ఊహించాయి. ఫోక్ సింగర్ మంగ్లీ, మంత్ర ముగ్దులను చేశాయి, అలాగే సమావేశాలకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి,రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్, ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, మల్లారెడ్డి,మరియు మాజీ ఎమ్మెల్యే వెన్నెల శ్రీరాములు పాల్గొన్నారు.

# దేశానికే దిక్సూచి కాంగ్రెస్..



ఆత్మకూరు డిసెంబర్ 28, మేజర్ న్యూస్ (సూర్య): పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి కూడా చైర్మన్ హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇనుగాల వెంకటరామిరెడ్డి ఆదేశాల మేరకు ఆత్మకూరు జెడ్ పి హెచ్ ఎస్ లోని గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాలు చేశారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంతో పాటు,సామాజిక మార్పులకు,అభివృద్ధికి బాటలు వేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని ఆత్మకూరు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్ అన్నారు. ఆదివారం ఆత్మకూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలల్లో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్ జెండా ఆవిష్కరించారు. అనంతరం మహాత్మా గాంధీ పేరును తొలగించి, ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేలా బీజేపీ కుట్రలు చేస్తోందని ఆత్మకూరు జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లోని గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఉపాధి హామీ పథకం పేరు మార్చే కుట్రలు మానకపోతే జిల్లా స్థాయిలో రాష్ట్రస్థాయిలో కూడా రాస్తారోకో లు చేస్తాం అన్నారు. ఈ సందర్భంగా కమలాపురం రమేష్ మాట్లాడుతూ 1885 డిసెంబర్ 28న ముంబైలో కేవలం 26 మందితో ప్రారంభమైన కాంగ్రెస్ ప్రస్థానం,రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఎదిరించి స్వాతంత్ర్యం సాధించే స్థాయికి ఎదిగిందని.దేశంలో అసమానతలను తొలగించి, హిందూ-ముస్లింల మధ్య సోదరభావాన్ని పెంపొందించింది. ఆహార ధాన్యాల కొరత ఉన్న రోజుల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి, దేశాన్ని స్వయం సమృద్ధిగా మార్చింది. భూమి లేని నిరుపేదలకు లక్షలాది ఎకరాల భూములను పంచిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని గుర్తుచేశారు. విద్య, సాంకేతిక రంగాల్లో దేశాన్ని అగ్రగామిగా నిలపడంలో ఐఐటీలు నవోదయ,సెంట్రల్ స్కూల్స్ ఏర్పాటు కాంగ్రెస్ దూరదృష్టికి నిదర్శనమని అన్నారు. బ్యాంకుల జాతీయీకరణ ద్వారా ఆర్థిక ఫలాలను సామాన్యులకు అందించామన్నారు. తెలంగాణ ఆకాంక్షను నెరవేర్చి, రాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత కూడా కాంగ్రెస్‌కే దక్కుతుందన్నారు. పేదలకు కూలీ గిట్టుబాటు కాక ఇబ్బంది పడుతున్న సమయంలో, ఎలాంటి అల్లర్లు లేకుండా 'మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని' తెచ్చింది కాంగ్రెస్సేనని కమలాపురం రమేష్ అన్నారు.అయితే, నేటి కేంద్ర ప్రభుత్వం ఈ పథకానికి తూట్లు పొడుస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.మహాత్మా గాంధీ పేరును తొలగించి, పథకాన్ని నిర్వీర్యం చేసేలా కుట్రలు చేస్తోందని మండిపడ్డారు.కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యాచరణతో ముందుకెళతాం అన్నారు.పార్టీ చేసిన త్యాగాలు, పేదలకు అందించిన పథకాలను వివరిస్తాం అన్నారు.పేదలకు మేలు చేసేది కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి, సర్పంచులు పర్వాతగిరి మహేశ్వరి రాజు ,ఎండి షబానా అబ్దుల్ గఫూర్ , ముద్దం సాంబయ్య , గంగుల మహేందర్,బూర దేవేంద్ర రాజేందర్, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లు పరికి రాల వాసు, బరుపట్ల కిరీటి, సమన్వయ సభ్యులు కోలా రమేష్, కాడ బోయిన మొగిలి, ఏన్ రెడ్డి రాజిరెడ్డి ,కొలగాని సునీల్, కోకిల సారంగపాణి నాగెల్లి స్వామి ,జను కోటి నా గల్లీ కిరణ్ కుమార్ ,భయ్యా రామకృష్ణ మానగాని తిరుపతి, పరికిరాల సుగ్రీవు, చిమ్మని దేవరాజు, వెల్డె లక్ష్మణ్ ,కిరణ్ కుమార్, సావడి ప్రేమ్ చందు , పరికి చిరంజీవి పరికి రాజు రవి రమేషు కోరుకొప్పుల శ్రీనివాస్ ,కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బయ్య రాజు మాదాసి ఏలియా లోకపోయినా దేవేందర్ , ఉప సర్పంచులు వార్డు సభ్యులు ఎల్కటి రవిందర్ , తనుగుల సందీప్ ,కిన్నెర ప్రేమ్ చంద్, లింగమడుగు పల్లి ఆమెంచ మాజీ ఎంపీపీ మార్క సుమలత రజనీకర్, మాజీ జెడ్పిటిసిలు కక్కర్ల రాధిక రాజు, అంబటి రాజస్వామి, మాజీ సర్పంచులు కంచ రవికుమార్ ,బండి శ్రీనివాస్, మండల కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు రేవూరి జయపాల్ రెడ్డి రేవూరి, జలంధర్ రెడ్డి, జిన్నా వెంకటరమణ రెడ్డి, ఎండి కాజా కాంగ్రెస్ మండల నాయకులు కాంగ్రెస్ గ్రామాల అధ్యక్షులు కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రంలో ఎలాంటి అవకతవకలు జరగలే

## - దళారులు వచ్చిన మాట వాస్తవమే పసిగట్టి ఎనకకు పంపించిన ఏపిఎం రాములు.
## - కొనుగోలు కేంద్ర నిర్వాహకులు లేనప్పుడు రైతులలాగా వచ్చి వడ్లు కేంద్రంలో పోసిర్రు.



నర్సింహులపేట డిసెంబర్ 28 సూర్య మేజర్ న్యూస్. మండలంలోని రామన్నగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకెపి వద్ద కొనుగోలు కేంద్రంలో పూర్తిగా పారదర్శకంగా నిర్వహించినట్లు కొనుగోలు కేంద్ర నిర్వాకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రంలో ప్రవేటు దళారులకు చోటు లేదని తెలిపారు. మండలంలోని రామన్నగూడెం, గోల్ బోడక తండాకు చెందిన రైతుల నుంచే కొనుగోలు చేసినట్లు తెలిపారు. ప్రవేట్ దళారులకు ఇప్పటివరకు చోటు ఇవ్వలేదని పేర్కొన్నారు. కొంతమంది ప్రవేట్ దళారులు కొనుగోలు కేంద్ర నిర్వాహకులు లేనప్పుడు రాశు లు పోసి వెళ్లారని ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. దీంతో అధికారులు వచ్చి పోసిన ధాన్యం రాశులను పంపించాలని సూచించడంతో వెంటనే ధాన్యం రాశులను తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు.

# జిల్లా కలెక్టర్ చైర్మన్ గా, సంక్షేమ కమిటీ ఏర్పాటు చెయ్యాలి



జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి డిసెంబర్ 28 మేజర్ న్యూస్): జిల్లా కలెక్టర్ చైర్మన్ గా, సంక్షేమ కమిటీ ఏర్పాటు కొరకు ఫెడరేషన్ లు 2 కార్పొరేషన్ లకు చైర్మన్ లను నియమించాలని ప్రభుత్వన్ని కోరాలని ఎం ఎల్ ఏ కీ వినతి. జిల్లాలో బీసీ సంక్షేమ కమిటీని ఏర్పాటు చేయాలని, 11 ఫెడరేషన్లు, 2 కార్పొరేషన్లకు చైర్మన్లను నియమించాలని ప్రభుత్వాన్ని కోరమని తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల సమితి నాయకులు ఆదివారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ పళ్ళ రాజేశ్వర్ రెడ్డి కి వినతిపత్రం సమ ర్పించారు. ప్రభుత్వ జీవో ఎంఎస్ 9ప్రకారం జిల్లా కలెక్టర్ ను చైర్మన్ గా సంక్షేమ కమిటీని ఏర్పాటు చేసి, బీసీ ఫెడరేషన్ కులాల సమస్యలపై సలహాలు, సూచనల కోసం నలుగురు నాన్-ఆఫీషియల్ సభ్యులను గుర్తించాలని నాయకులు కోరారు.మూడు నెలలకు ఒకసారి సమావేశాలు నిర్వహించి, సామాజిక వర్గాలకు ప్రభుత్వ సంక్షేమ ఫలితాలు సమగ్రంగా అందేలా, వారి ప్రధాన సమస్యలు ప్రభుత్వానికి తెలిజేయాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రభుత్వం మార్చి 12, 2024న రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో 11 ఫెడరేషన్లకు, 2 కార్పొరేషన్లకు చైర్మన్ల నియామ కాలు ఆమోదించినప్పటికీ, ఇప్పటివరకు అమలు జరగకపోవడం సామాజిక వర్గాల సంక్షేమానికి అడ్డంకిగా మారిందని నాయకులు అసంతృప్తి వ్యక్తం చేశారు. వెంటినే ఈ నియామకాలు చేప ట్టాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఎమ్మెల్యే శ్రీపల్లా రాజేశ్వర్ రెడ్డి గారికి ను అభ్యర్థించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు తల యాదగిరి , జిల్లా నాయకులు కొత్తపెల్లి అవినాష్ లక్ష్మీనారాయణ వంగపల్లి కుమార్ ఏనుగు తల సోమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# వరికోలులో 1650 మందికి ఉచిత కంటి పరీక్షలు



నడికుడ డిసెంబర్ 28 మేజర్ న్యూస్ సూర్య : నడికుడ మండలంలోని వరి కోలు గ్రామంలో పోచంపల్లి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో హైదరాబాదులోని డాక్టర్ శబరీష్ ఆధ్వర్యంలో 16 మంది వైద్యులు ఉదయం నుండి స్థానిక గ్రామపంచాయతీ ప్రాథమిక పాఠశాల రెడ్డి కమ్యూనిటీ హాల్ లో 1650 మంది గ్రామస్తులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలతో పాటు అవసరమైన వారికి శస్త్ర చికిత్సలకు రిఫర్ చేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా నడి కూడా మండల మాజీ వైస్ ఎంపీపీ చందా కుమారస్వామి వరికోల్ సర్పంచి దొగ్గ చిట్టి కుమార్ ఉప సర్పంచ్ మురాల భుజంగరావు టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు పోచంపల్లి దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ వరంగల్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. అందులో భాగంగా వరి కోల్ గ్రామంలో ఉచితంగా కంటి శిబిరాన్ని నిర్వహించి నిపుణులైన వైద్యులతో పరీక్షలు చేయించామని అవసరమైన వారికి ఆపరేషన్లు సైతం చేయిస్తామని తెలిపారు. కార్యక్రమాన్ని నిర్వహించిన స్థానిక గ్రామస్తుడు వరంగల్ ఉమ్మడి జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి కి హైదరాబాదులోని ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ వారి వైద్య వరి కోల గ్రామస్తుల నుండి ధన్యవాదాలు తెలుపుతున్నట్టు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన వార్డ్ మెంబర్లు టిఆర్ఎస్ నాయకులు అంగన్వాడి కార్యకర్తలు ఆశ వర్కర్లు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు

# మహబూబాబాద్‌లో కాంగ్రెస్ 141వ ఆవిర్భావ దినోత్సవం



మహబూబాబాద్ టౌన్, డిసెంబర్ 28 , మేజర్ న్యూస్ (సూర్య): అఖిల భారత కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని నర్సంపేట బైపాస్ వద్ద కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని టీపీసీసీ ఎస్టీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించగా, మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వృద్ధ మహిళలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ మాట్లాడుతూ, 1885 డిసెంబర్ 28న ఏవో హ్యూమ్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించిందని, మహాత్మా గాంధీ నేతృత్వంలో స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించిందన్నారు. స్వాతంత్ర్యానంతరం వ్యవసాయాభివృద్ధి, పంచవర్ష ప్రణాళికలు, విద్యా%-%ఆరోగ్య సంస్థల స్థాపన, బ్యాంకుల జాతీయకరణ, ఎస్సీ-ఎస్టీలకు రిజర్వేషన్లు, భూముల పంపిణీ వంటి చారిత్రక నిర్ణయాలు కాంగ్రెస్ ప్రభుత్వాల ద్వారానే సాధ్యమయ్యాయని తెలిపారు. రాజీవ్ గాంధీ హయాంలో కంప్యూటర్ సాంకేతికతకు శ్రీకారం చుట్టడంతో భారత్ ఐటీ రంగంలో ప్రపంచ స్థాయిలో ఎదిగిందన్నారు. ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఘనపురపు అంజయ్య, మార్కెట్ వైస్ చైర్మన్ మదన్ లోయ, ఓబీసీ సెల్ అధ్యక్షులు లింగాల వీరభద్రం గౌడ్, మాజీ కౌన్సిలర్లు, మహిళా, మైనార్టీ, యువజన విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



## బచ్చన్నపేట సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా ఇజ్జగిరి రాములు





బచ్చన్నపేట డిసెంబర్28 మేజర్ న్యూస్( సూర్య) : బచ్చన్నపేట మండలంలోని బండ నగరం గ్రామానికి చెందిన సర్పంచ్ ఇజ్జగిరి రాములను ఆదివారం రోజున బచ్చన్నపేట మండల కేంద్రంలో పలువురు సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో సర్పంచుల ఫోరం అధ్య క్షునిగా ఎన్నుకోవడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ మండ˘లంలో గెలిచిన పలు సర్పంచులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారికి ఎలాంటి సమస్యలు ఉన్న జనగామ నియోజకవర్గ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాప రెడ్డి,జనగామ డిసిసి అధ్యక్షురాలు లకావత్ ధనవంతి, మంత్రుల దృష్టికి తీసుకెళ్లి ఎలాంటి సమస్యలు ఉన్న పరిష్కరించే దిశగా కృషి చేస్తానని అన్నారు, ఈకార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ సర్పంచులు నాయకులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మ జాతర కమిటీ ఎన్నిక





తరిగొప్పుల డిసెంబర్ 28 మేజర్ న్యూస్ సూర్య : తరిగొప్పుల మండలంలో బోత్తల పర్రె, బొంత గట్టు నాగారం గ్రామ శివారులో వేలసిన శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర కమిటీని ఆలయ శాశ్వత గౌరవాధ్యక్షులు కేసిరెడ్డి ఉపేందర్ రెడ్డి మరియు నూతనంగా ఎన్నికైన సర్పంచుల ఆధ్వర్యంలో సమ్మక్క సారలమ్మ నూతన కమిటీని ఆదివారం రోజున ఎన్నుకున్నారు కమిటీ చైర్మన్గా ఎదునూరీ చంద్రయ్య వైస్ చైర్మన్ గా జాటోత్ సోములా నాయక్ మరియు 14 మంది డైరెక్టర్లను ఎన్నుకున్నారు ఇరుమల్ల రవికుమార్ సభాబాత్ హంక్ బైరీ శ్రీనివాస్ వాంకుడోత్ కుమార్ జాటోత్ వెంకన్న నునావత్ రాజు ఆసరి రజినీకాంత్ భూక్య లక్ష్మీపతి చల్ల రాకేష్ వెంకన్న కర్ణకాంటి యాదగిరి సభావత్ దసురు ఎండబట్ల సతీష్ భూపతి తిరుపతి డైరెక్టర్లుగా ఎన్నుకున్నారు సర్పంచులు కుర్ర మల్లయ్య భూక్య రవి సభావాట్ అల్పతి కొమురయ్య మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

### - జెండా ఆవిష్కరించిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్



నర్సింహులపేట డిసెంబర్ 28 సూర్య మేజర్ న్యూస్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రమేష్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో జీవించగలరని పేర్కొన్నారు. దేశంలో మతోన్మాద రాజకీయాలను అంతం చేసి, లౌకిక శక్తులను ఏకం చేయడమే కాంగ్రెస్ లక్ష్యమని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ నాయకత్వాన్ని మరింత బలపరిచి, లౌకిక రాజ్యాన్ని తిరిగి పునర్నిర్మించేందుకు కార్యకర్తలు అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీ కోసం, పార్టీ సిద్ధాంతం కోసం నిరంతరం శ్రమించే కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తప్పకుండా గౌరవిస్తుందని తెలిపారు. పార్టీ లైన్‌లో పనిచేస్తేనే కార్యకర్తలకు భవిష్యత్తు ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు





హనుమకొండ, డిసెంబర్ 28 : హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఆదివారం రోజున కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పతాకాన్ని వర్ధన్నపేట శాసన సభ్యులు కే.ఆర్ నాగరాజు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఈ.వి. శ్రీనివాస్ రావు ఆవిష్కరించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏం.ఎల్.ఏ కె.ఆర్ నాగరాజు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఎంతోమంది గొప్ప నాయకులను తయారు చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికై అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి బడుగుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచినా పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. హన్మకొండ కాంగ్రెస్ సేవ దళ్ జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్ మాట్లాడుతూదేశం కోసం ప్రాణాలు అర్పించిన ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీల త్యాగాలను ఈ దేశ ప్రజలు ఎప్పుడు మరువరని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కాంగ్రెస్ సేవాదళ అధ్యక్షులు బొచ్చు చందర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆత్మకూరు సుధాకర్ రెడ్డి, ఈవి శ్రీనివాసరావు, రాష్ట్ర కాంగ్రెస్ సేవ దళ్ ఇన్స్ట్రక్టర్ పల్లపు యాదగిరి, కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులు నిట్ట బాలరాజ్, జిల్లెల్ల కృష్ణమూర్తి, సముద్రాల సోమయ్య, పరకాల కాంగ్రెస్ బ్లాక్ సేవాదళ్ పల్లె రామస్వామి, పరకాల కాంగ్రెస్ మండల సేవ దళ్ అధ్యక్షులు ధూమాల కిషోర్ నడికుడ కాంగ్రెస్ సేవ దళ్ అధ్యక్షులు మేకల కుమారస్వామి కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు అందరూ పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## - డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లకావత్





జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి డిసెంబర్ 28 మేజర్ న్యూస్): 141వ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జనగామ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ధన్వంతి లకావత్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్స్ రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు అన్వేష్ రెడ్డి , టీపీసీసీ అధికార ప్రతినిధి బైకని లింగం యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని, డీసీసీ కమిటీ ఏర్పాటు ప్రక్రియపై జిల్లా స్థాయి ముఖ్య నాయకులు, సీనియర్ కార్యకర్తలకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ధన్వంతి లకావత్ మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్య పోరాటం నుంచి నేటి వరకు ప్రజాస్వామ్యం, రాజ్యాంగ విలువలు, పేదల హక్కుల పరిరక్షణ కోసం అహర్నిశలు పోరాడుతున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ" 141 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన ఈ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకోవడం ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు గర్వకారణం అని తెలిపారు. పీసీసీ నుండి వచ్చిన ఆదేశాల ప్రకారం, ఎలాంటి తారతమ్యాలు లేకుండా, పూర్తి పారదర్శకతతో, ప్రజాస్వామ్య పద్ధతిలో డీసీసీ కమిటీ ఎన్నికలు నిర్వహించబడతాయని స్పష్టం చేశారు. అదేవిధంగా, పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో పనిచేసి, రాబోయే రాజకీయ పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, వివిధ అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కొత్తగూడ మండల కేంద్రంలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవం

- దేశానికి స్వాతంత్రం తెచ్చిన పార్టీ.
- తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీ
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య



కొత్తగూడ, డిసెంబర్ 28 (మేజర్ న్యూస్ (సూర్య) : కొత్త గూడ మండల కేంద్రం లో ఘనంగా కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవం మండల పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య,తెలంగాణ రాష్ట్ర రూరల్ డెవలప్మెంట్ డైరెక్టర్ చల్లా నారాయణ రెడ్డి లు మాట్లాడుతూ. దేశానికి స్వాతంత్రం తెచ్చిన పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని స్వాతంత్రం నుండి సంక్షేమం వరకు కాంగ్రెస్ పార్టీ ఎనలేని కృషి చేసిందని కొనియాడారు. ఎన్నో ప్రజా ప్రయోజన సంస్కరణలు కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో అమలు చేయబడ్డాయని అన్నారు. ఎన్నో ఏళ్లుగా స్వరాష్ట్రం కోసం ఎదురుచూస్తున్న కలను కాంగ్రెస్ పార్టీ నిజం చేసిందని అన్నారు. స్వరాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని పేర్కొన్నారు. మంత్రి సీతక్క ఏజెన్సీ ప్రాంతాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తున్నదని అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి కాంగ్రెస్ కార్యర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కొత్తగూడ సర్పంచ్ మల్లెల భాగ్యమ్మ,కొత్తగూడ కమిటీ అధ్యక్షుడు గుమ్మడి సమ్మయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ రూప్ సింగ్, మండల అధికార ప్రతినిధి ఇర్ప రాజేశ్వర్,నాయకులు లావణ్య వెంకన్న, బిట్ల శ్రీను, జంపయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొల్లు రమేష్,వెల్దండి వేణు,ప్రశాంత్, రంజిత్, ప్రశాంత్ రెడ్డి, యాదగిరి కిరణ్ కుమార్, సిరిగిరి సురేష్, సర్పంచ్ లు ఆలూరి కిరణ్, ఈక సుమలత శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ లు హలవత్ సురేష్, నరేందర్ లు పాల్గొన్నారు.



# అంతిమ యాత్రలో పాల్గొన్న నల్లబెల్లి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు డాక్టర్ బానోతు సారంగపాణి



నల్లబెల్లి ,డిసెంబర్ 28, మేజర్ న్యూస్ సూర్య, నారక్క పేట గ్రామానికి చెందిన శ్రీరాముల రామస్వామి, శ్రీరాముల రాములు తల్లి శ్రీరాముల రాజీరమ్మ శనివారం అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం వారి భౌతిక దేహానికి పూల మాల వేసి, నివాళులు అర్పించి, వారి అంతిమయాత్రలో పాల్గొన్న బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బానోతు సారంగపాణి , పాక్స్ చైర్మన్ చెట్టు పల్లి మురళీధర్ , గ్రామ సర్పంచ్ దండెం సంపత్ , ఉప సర్పంచ్ సూరబోయిన రాంబాబు,మాజీ ఎంపీటీసీ ఓదెల రవి , గుండాల రాజకొంరయ్య, యాపశెట్టి రమేష్,యూత్ అధ్యక్షుడు మొట్టె గణేష్, యూత్ మండల ఉపాధ్యక్షుడు ముత్నేని చంద్రశేఖర్, యూత్ ప్రధాన కార్యదర్శి తిప్పారపు ప్రభాకర్,ఉపాధ్యక్షుడు శ్రీరాముల జగన్, పెరమండ్ల సురేష్, మిడిదోడ్డి సురేష్, తిప్పారపు దయాకర్, చేన్నమల్ల సంపత్, దండెం శంకర్ లింగం తో పాటు బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, మండల, గ్రామ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు అంతిమయాత్ర లో పాల్గొన్నారు.

## ఓసి సింహ గర్జనను విజయవంతం చేయాలి



నల్లబెల్లి, డిసెంబర్ 28, మేజర్ న్యూస్ సూర్య , ఓసి జేఏసీ ఆధ్వర్యంలో జనవరి 11 వరంగల్ ఆర్ట్స్ కాలేజీలో జరగబోయే ఓసి సింహ గర్జన సభకు అన్ని కుల సంఘ బంధువులందరూ తరలిరావాలని ఓసి జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఆర్యవైశ్య మహాసభ వరంగల్ జిల్లా కోశాధికారి గందె శ్రీనివాస్ గుప్తా పిలుపునిచ్చారు. ఆదివారం ఓసి జేఏసీ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓసి సింహ గర్జన పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం ఓసి జెఏసి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఆర్యవైశ్య మహాసభ వరంగల్ జిల్లా కోశాధికారి గందెశ్రీనివాస్ గుప్తా మాట్లాడారు. కార్యక్రమంలో రెడ్డి సంఘం మండల అధ్యక్షులు మల్లాడి జయపాల్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి చిట్యాల తిరుపతిరెడ్డి, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు నీల వెంకటేశ్వర్లు, వెలమ పరపతి సంఘం డివిజన్ అధ్యక్షులు బచ్చు వెంకటేశ్వరరావు ,అన్ని కుల సంఘాల నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

## - ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి డిసెంబర్ 28 మేజర్ న్యూస్): జనగామ బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు ఉల్లెంగుల సందీప్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం 2026 క్యాలెండర్ ను జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆవిష్కరించారు. ఆదివారం జనగామ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పార్టీ కార్యకర్తల మధ్య ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ప్రేమలత రెడ్డి, జనగామ పట్టణ బిఆర్ఎస్ యూత్ జనరల్ సెక్రటరీ జయా శ్రీశైలం, యూత్ నాయకులు సానిక శ్రీను, చెన్నూరి వంశీ, ఇరుగు సిద్ధులు, వంశీ, నక్క రవి పాల్గొన్నారు.